# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 6 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 333 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


సీఎంను కలిసిన
## సీపీఐ బృందం

2

రాహుల్‌తో పోల్చుకునే స్థాయి
## మల్లన్నకు లేదు

సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం

2

# వైఎస్ జగన్... నన్ను బెదిరించారు

## జగన్ చేసిన ప్రేలాపనలను సభాపతి హోదాలో క్షమించి వదిలేస్తున్నా

సభలో సభ్యుల సంఖ్య మేరకే ప్రతిపక్ష హోదా

హోదా కోసం జగన్ హైకోర్టుకూ వెళ్లారు

తీర్పు వచ్చేవరకు వేచి చూద్దాము అనుకున్నాను

తనను ఎన్నుకున్న ప్రజల గురించి ఏనాడు ఆలోచించని జగన్

స్పీకర్‌కు దురుద్దేశాలు ఆపాదించడం సభా నియమాలకు విరుద్ధం

ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు




**అమరావతి మార్చి 5(నిఘా న్యూస్)** ప్రతిపక్ష హోదాపై నిరాధార ఆరోపణలతో వైకాపా ఎమ్మెల్యే జగన్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. 'ప్రతిపక్ష హోదాపై వైకాపా ఎమ్మెల్యే జగన్ హైకోర్టుకు కూడా వెళ్లారు. న్యాయ పక్రియ కొలిక్కి వచ్చేవరకు వేచి చూద్దామకున్నా, ఇటీవల జగన్, వైకాపా సభ్యులు చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. ఎంతటి వారిపైన్నైనా అసత్యాలు ప్రచారం చేసే ధోరణితో జగన్ వ్యవహరిస్తున్నారు. వారు చేస్తున్న ఆరోపణలు గందరగోళానికి దారి తీస్తున్నాయి. స్పీకర్‌కు దురుద్దేశాలు ఆపాదించడం సభా నియమాల ఉల్లంఘన కిందికి వస్తాయి. దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారి నుంచి ఆశించడం తప్పని అయ్యన్న వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే సరైన సంఖ్యా బలం ఉండాలని చట్టం చెబుతోంది. 175 మంది సభ్యులున్న శాసనసభలో కనీసం 18 మంది సభ్యుల బలం ఉంటే తప్ప ప్రతిపక్ష హోదా రాదు. అంటే కనీసం 10 శాతం సభ్యులు ఉంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందనే ..మిగతా 2లో

## కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో రేవంత్ బిజీ

### నా రెక్కల కష్టంతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

### తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు: మల్లన్న

**హైదరాబాద్ మార్చి 5(నిఘా న్యూస్)** ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే, చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం ..మిగతా 2లో

నేడు అప్పులు చేసి...
## జేబులు నింపుకుంటున్న రేవంత్

15 నెలల కాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు

2

నిధుల వేటగాడు...
## బాబు ఢిల్లీలో బిజీ

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం సమావేశం

### ఢిల్లీలో పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ

**న్యూఢిల్లీ మార్చ్ 5 (నిఘా న్యూస్)** ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు వరుస సమావేశాలో ఫుల్ బిజీ తాజాగా గడ్కరీని కలిసి ఏపీకి రావాల్సిన నిధులపై చర్చ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశమవుతున్నారు. తొలుత కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో, ఆ తర్వాత కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. తాజాగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఏపీకి రావాల్సిన నిధులు, పెండింగ్ ..మిగతా 2లో

చంద్రబాబు
## రెండు కళ్ల సిద్ధాంతం.. ఒట్టి మాట

### మిగులు జలాల కోసం కేంద్రానికి లేఖ రాయండి

### చంద్రబాబుకు హరీష్ రావు సవాల్

**సిద్దిపేట మార్చి 5 (నిఘా న్యూస్)** మిగులు జలాలే వాడుకుంటున్నామని అంటున్న చంద్రబాబు. దమ్ముంటే తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరం లేదని చెప్పాలని ఎపి సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. 'మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే సమ్మక్క సారక్క, సీతమ్మ సాగర్, వార్ధా ప్రాజెక్టు, కాళేశ్వరంలో మూడో ప్రాజెక్టుకి అనుమతులు ఇవ్వమని కేంద్రానికి చెప్పండి. లేఖ రాయండని సవాల్ చేశారు. అప్పుడు మేము మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉందని నమ్ముతాం. మీ రెండు కళ్ళ సిద్ధాంతం కరెక్ట్ అని చెబుతాం. కేంద్ర బడ్జెట్ లో మీ వాటా మీరు తీసుకున్నారు. మరి తెలంగాణకి ఎందుకు ఇవ్వలేదని ఎందుకు ప్రశ్నించలేదు. మీకు తెలంగాణపై ప్రేమ లేదు.మా హక్కుల కోసం ఏనాడు పోరాడలేదు. గోదావరిలో తెలంగాణకి ..మిగతా 2లో

ఎమ్మెల్యే కోటాలో
## జనసేన నుంచి నాగబాబు

నామినేషన్‌కు సిద్ధంగా ఉండాలని పవన్ సూచన

2

రేవంత్ పదవి పోతే...
## బీజేపీలోకి ఆహ్వానిస్తాం

### నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

2

కాంగ్రెస్‌లో నటీ నటుల చరిత్ర..
## నా వద్ద ఉంది

పని చేస్తుంది ఎవరు.. యాక్టింగ్ చేస్తుంది ఎవరనేది తెలుసు

మూడు వర్గాలుగా కాంగ్రెస్ నేతల విభజన

పార్టీ కోసం పదేళ్లుగా కృషి చేస్తున్న వారు

మరో వర్గం పార్టీ అధికారంలోకి రాకముందు చేరికలు

అధికారంలోకి వచ్చిన తర్వాత వారి వివరాలు

అనుబంధ సంఘాలతో ముగిసిన మీనాక్షి భేటీ

2

## బాబు ష్యూరిటీ.. మోసానికి గ్యారెంటీ

### సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు టోపీ

నిరుద్యోగ భృతి.. నాలుగు లక్షల ఉద్యోగాల కల్పన ఓ దగా

మా హయాంలో 40 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం

అసెంబ్లీలో మాట్లాడే అవకాశం లేదు కనుకే మీడియా ముందుకు వచ్చానన్న జగన్

**అమరావతి మార్చి 5(నిఘా న్యూస్)** కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిరదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆయన బడ్జెట్ వ్యవహారాలపై మీడియాకు వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం చెబుతున్న మాటలు వినడం లేదు. అందుకే మీడియా ముందుకు వచ్చాం. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ..మిగతా 2లో

క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడే...
## కాంగ్రెస్ క్రమశిక్షణ తప్పాడు

### అగ్రకులాలు తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా

### కాంగ్రెస్ పార్టీపై మధుయాష్కీ వ్యాఖ్యలు

హైదరాబాద్ మార్చి 5(నిఘా న్యూస్) కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరు అని మధుయాష్కీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు ..మిగతా 2లో

# బాబు ష్యూరిటీ.. మోసానికి గ్యారెంటీ

మొదటి పేజీ తరువాయి...

ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్, 143 హామీల కోసం అరకోర కేటాయింపులు చేశారు. అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోందని అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారు. చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ప్రతీ ఇంటికి బాండ్లు పంచారు. 20 లక్షల ఉద్యోగాలు,. రూ.3 వేల నిరుద్యోగ భృతి సాయం అన్నారు. ఇప్పుడు హామీలపై అడిగితే సమాధానం లేదు. రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదు. ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెప్పారు . గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం ఉంది. తొలి బడ్జెట్ లో కేటాయిచింది బోడి సున్నా. ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి భృతి రూ.72 వేలు ఎగనామం పెట్టారు. 2024-25 సోషియో ఎకనమిక్ సర్వేలో ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో 27 లక్షల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బడ్జెట్ లో ప్రతిపాదించకుండా లక్షల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని అన్నారు. జగన్ చెప్పినదానికంటే ఎక్కువ ఇస్తున్నామని ఫోజులు కొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా, ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారు. ఏపీ రావాలంటే కంపెనీలు భయపడుతున్నాయన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో వివిధ సెక్టార్‌లో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య 6 లక్షలు. మొత్తం మా పాలనలో అన్నీ రంగాలకు కలిపి 40 లక్షల పైచిలుకు ఉద్యోగాలిచ్చాం. ఆధార్ కార్డులతో సహా ఆ వివరాలు చెప్పగలం. ఇది ఎవరూ కాదనలేని సత్యాలని అన్నారు. 18 నుంచి 60 ఏళ్ల మహిళకు సంవత్సరానికి రూ.18 వేలు ఆడబిడ్డ నిధి అన్నారు. దానికి ఎగనామం పెట్టారు. ఉచిత బస్సు కోసం మహిళలంతా ఎదురు చూస్తున్నారు. ఉచిత ప్రయాణాలు ఎప్పుడెప్పుడు చేస్తామా అని ఆశగా చూస్తున్నారు. మహిళల సంక్షేమం

పేరిట ఈ హామీతో రూ.7 వేల కోట్లు ఎగ్గొట్టారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేల సాయం అన్నారు. ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామని అన్నారు. తల్లికి వందనం కోసం మొదటి బడ్జెట్ లో రూ. 5, 386 కోట్లు కేటాయింపులు చేశారు. ఈసారి నెంబర్ మోసంతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఎలాగూ మోసం చేసేది కదా అని ఇలా చేస్తున్నారు. చివరికి చిన్న పిల్లాడికి కూడా బకాయిలు పెడుతూ, ఎగనామం పెడుతున్నారు. చంద్రబాబుకి రైతులను మోసం చేయడం కొత్తేం కాదు రైతు భరోసా పేరిట రైతన్నలను గతంలోనే కాదు ఇప్పుడూ మోసం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల సాయం అందిస్తామన్నారు. కిందటి ఏడాది ఎగ్గొట్టారు. ఈసారి కూడా ఆ పని చేస్తే రెండు బ్జడెట్‌లకు కలిపి రూ.40 వేలు ఎగనామం పెట్టినట్లు అవుతుంది. దీపం పథకం కింద మరో మోసానికి దిగారు. ఎలాగూ ఎగనామం పెట్టేదే కదా మోసమే కదా అని కేటాయింపులు చేసుకుంటూ పోయారు. చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం.. 50 ఏళ్లు నిండిన వాళ్లకు పెన్షన్‌ల విషయంలో మరో 20 లక్షల మంది జత కావాల్సి ఉంది. రెండేళ్లలో రూ.96 వేల చొప్పున మోసం చేశారు. సూపర్ సిక్స్ సెవెన్ కింద అన్ని పథకాలకు కలిపి మొత్తం దాదాపు రూ.80 వేల కోట్లు కావాలి. కిందటి ఏడాది రూ.7 వేల కోట్లు పెడితే, రూ.800 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈసారి బడ్జెట్ కేటాయింపులే రూ.17, 179 కోట్లు మాత్రమే. బాబు షూరిటీ.. మోగ్యారెంటీకి ఇదే నిదర్శనం. వైఎస్సార్‌సీపీ వాళ్లకు పథకాలు ఇవ్వకూడదని, ఎలాంటి సాయం చేయకూడదని చంద్రబాబు అన్నారు. ఇవ్వకపోవడానికి అదేమైనా మీ బాబుగారి సొమ్మా.అది ప్రజల సొమ్ము.ప్రజల సొమ్ముతో ప్రభుత్వం నడుస్తోంది. ఉద్యోగులను చంద్రబాబు దారుణంగా మోసం చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ అబద్దాలు చెప్పించారు. ఎమ్మెల్సీ విజయంతో ప్రజల్లో తమకు సానుకూలత ఉందన్న కూటమి ప్రభుత్వ వాదనపై జగన్ స్పందించారు. ప్రపంచ చరిత్రలో ఎమ్మెల్సీ ఫలితాల్లో రిగ్గింగ్ చేసేవాళ్లను ఎక్కడా చూడలేదు. ఫస్ట్ టైం ఇక్కడే చూశా. అయినా ఉత్తరాంధ్ర స్థానంలో టీచర్లు కూటమికి బాగా బుద్ధి చెప్పారు. అక్కడ రిగ్గింగ్ కుదరదు కాబట్టి ఓడిపోయారుఅసెంబ్లీలో రెండే పక్షాలు ఉన్నాయి. ఒకటి అధికారం.. మరొకటి ప్రతిపక్షం . ప్రధాన ప్రతిపక్ష హోదా మాకు కాకుంటే ఇంకెవరికి ఇస్తారు. రెండు వైపులా మీరే కొడతామంటే, ఇదేమైనా డబుల్ యాక్షన్ సినిమానా,గతంలో టీడీపీ నుంచి ఐదుగురు మా వైపు వచ్చారు. మరో పది మందిని లాగుదామంటే నేనే వద్దన్నా.. ఏం మాట్లాడతావో మాట్లాడు.నేను వింటా అని చంద్రబాబుకి ప్రతిపక్ష హోదా ఇచ్చా. ఇదే ఆయనకు నాకు తేడా మైక్ ఇస్తేనే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి. అది ఇవట్లేదు కాబట్టే ఇలా మీడియా ముందుకు రావాల్సి వస్తోందని అన్నారు. టీడీపీ తర్వాత జనసేన అతిపెద్ద పార్టీ అని కాబట్టి తాము ఉండగా ఈ ఐదేళ్లు వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా రాదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారని మీడియా ప్రతినిధులు జగన్ వద్ద ప్రస్తావించారు. పవన్ కల్యాణ్ అనే వ్యక్తి కార్పొరేటర్‌కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ. జీవిత కాలంలో ఒక్కసారి ఆయన ఎమ్మెల్యే అయ్యారు అని జగన్ సెట్కైర్ వేశారు. అసెంబ్లీలో ప్రతిపక్షం వర్షన్ వినిపించే అవకాశం లేకపోవటంతో తమ వైపు నుంచి ప్రజలకు వివరించటం కోసమే ఈ సమావేశం అని తెలిపారు.

## కాంగ్రెస్‌లో నటీ నటుల చరిత్ర...
# నా వద్ద ఉంది

పని చేస్తుంది ఎవరు.. యాక్టింగ్ చేస్తుంది ఎవరనేది తెలుసు

మూడు వర్గాలుగా కాంగ్రెస్ నేతల విభజన

పార్టీ కోసం పదేళ్లుగా కృషి చేస్తున్న వారు

మరో వర్గం పార్టీ అధికారంలోకి రాకముందు చేరికలు

అధికారంలోకి వచ్చిన తర్వాత వారి వివరాలు

అనుబంధ సంఘాలతో ముగిసిన మీనాక్షి భేటీ

హైదరాబాద్ మార్చి 5 (నిఘా న్యూస్) గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలతో నూతన ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమావేశం ముగిసింది. ఇక, పని తీరు నివేదికలు ఇచ్చారు నేతలు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీరు నివేదికలు ఇవ్వక పోయినా ఎవరి పని తీరు ఏంటని తెలుసు అన్నారు. పని చేస్తుంది ఎవరు. యాక్టింగ్ చేస్తుంది ఎవరనేది కూడా తెలుసు అని ఘాటుగా స్పందించింది. పార్టీ కోసం సమయం ఇవ్వండి. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించింది. నా పని తీరు నచ్చక పోయినా, రాహుల్ గాంధీ, సోనియా గాంధీకి ఫిర్యాదు చేయొచ్చు అని పేర్కొన్నారు. కానీ, అంతర్గత విషయాలు బయట మాట్లాడకండి అని పార్టీ నేతలకు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. అయితే, పార్టీలో నేతలను మూడు కేటగిరులుగా ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ విభజించారు. మొదటి నుంచి కాంగ్రెస్ లోనే ఉన్న వాళ్ళు ఒక గ్రూపుగా, ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్ళను ఒక గ్రూపుగా, పార్టీ అధికారంలోకి వచ్చాకా పార్టీలోకి వచ్చిన వాళ్ళను మరో గ్రూపుగా విభజించింది. ఇక, పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో కేటగిరీల వారీగా ప్రాధాన్యత ఇవ్వాలని ఇంఛార్జ్ ఆలోచనలో ఉన్నారు.

## ఎమ్మెల్యే కోటాలో...
# జనసేన నుంచి నాగబాబు

నామినేషన్‌కు సిద్ధంగా ఉండాలని పవన్ సూచన

అమరావతి మార్చి 5 (నిఘా న్యూస్) ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబు పేరు ఖరారైంది. ఎమ్మెల్యేల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా నాగబాబు పేరును పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ ఖరారు చేశారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగబాబు సేవలందిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని నాగబాబుకు పవన్ సమాచారం ఇచ్చారు. నామినేషన్‌కు అవసరమైన పత్రాలు సిద్ధం చేయాలని పార్టీ కార్యాలయాన్ని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొత్తం ఐదు స్థానాల్లో ఒకరి అభ్యర్థి పేరు ఖరారైంది. జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరును ఖరారు చేస్తూ పవన్ కళ్యాణ్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న నాగబాబును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నుకుంటారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. దాదాపు గంటపాటు ఈ భేటీ జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు ఎంపికపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అంతకుముందు నాగబాబును కేబినెట్‌లోకి తీసుకుంటామని ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై సోషల్ మీడియాలో నెగిటివ్ కామెంట్స్ రావడాన్ని గమనించిన జనసేన ఆయనకు రాజ్యసభకు పంపాలని భావించారు. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో నాగబాబును పంపించాలని అనుకునున్నప్పటికీ ఆ స్థానాన్ని ఖాళీ చేయించింది బీజేపీ కాబట్టి, ఆ స్థానాన్ని కమలం పార్టీకి వదలాలి అనే సూచనలు కూడా వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో బుధవారం ఉదయం సీఎం చంద్రబాబుతో మాట్లాడిన తర్వాత పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా నాగబాబు పేరును ఖరారు చేసినట్లు జనసేన పొలిటికల్ సెక్రటరీ, ఎమ్మెల్సీ హరిప్రసాద్ అధికారికంగా జనసేన గ్రూప్‌లో పోస్ట్ చేశారు. ఈనెల పదవ తేదీలోపు నామినేషన్ వేయాల్సిన నేపథ్యంలో మంచి రోజు చూసుకుని నాగబాబు నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. అలాగే మిగిలిన నలుగురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లు కూడా ప్రకటించగా, ఐదుగురు కలిసి నామినేషన్ వేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇక ఐదుగురు ఎమ్మెల్సీలో నాగబాబు పేరు ఖరారవగా, మిగిలిన నాలుగు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ప్రకటించాల్సి ఉంది. అయితే నాగబాబు రాజ్యసభకు వెళ్తే ఐదు ఎమ్మెల్సీల్లో ఒకటి టీడీపీ నుంచి వంగవీటి రాధాకు ఇస్తారనే అంతా భావించారు. కానీ ఇప్పుడు ఎమ్మెల్సీగా నాగబాబు పేరు ఖరారు చేయడంతో ప్రస్తుతం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈరోజు సీఎం చంద్రబాబు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత కేబినెట్ సమావేశం అనంతరం ఎమ్మెల్సీలు ఎవరనేది ప్రకటించనున్నట్లు సమాచారం. అయితే ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీజేపీ అడుగగా.. ఇప్పటికే ఒక స్థానం నాగబాబుకు ఇచ్చేయడంతో బీజేపీకి ఇచ్చే అవకాశం లేదని చంద్రబాబు ముందుగానే స్పష్టం చేసినట్లు తెలిసింది. మరి మిగిలిన నాలుగు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులు ఎవరు అనేది ఉత్కంఠంగా మారింది.

# వైఎస్ జగన్ నన్ను బెదిరించారు

మొదటి పేజీ తరువాయి...

నిబంధనను గతంలో జగనే సభలో ప్రస్తావించారు. ఇవన్నీ తెలిసీ జగన్ చేసిన ప్రేలాపనలను సభాపతి హోదాలో క్షమించి వదిలేస్తున్నా. అభియోగాలు, ప్రేలాపనలు, బెదిరింపులతో జగన్ నాకు గత ఏడాది జూన్ 24న లేఖ రాశారు. ప్రతిపక్ష హోదా కావాలంటూ హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇచ్చేలా సభను ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరారు. జగన్ పిటిషన్ ఇప్పటికీ విచారణకు తీసుకోవాలా, వద్దా అనే దశలోనే ఉంది. అయినా ప్రతిపక్ష హోదాపై ఆయన అసత్యాలు ప్రచారం చేస్తూనే ఉన్నారు. తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇవ్వాలని నిర్ణయించా. సభకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యేలు ప్రజలు తమను ఎందుకు గెలిపించారో ఆలోచించాలి. సభకు రాకుంటే తమ నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎవరు లేవనెత్తుతారు. ఇవన్నీ గ్రహించి సభకు రావాలని వైకాపా సభ్యులను కోరుతున్నానని స్పీకర్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో
# రేవంత్ బిజీ

మొదటి పేజీ తరువాయి...

లేదని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా, కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం, మల్లన్నకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడిరచారు. ముఖ్యమంత్రి, మంత్రులు, కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని, రేవంత్ రెడ్డే ఓడిరచారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్, తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు, నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా, 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్పేచ్చ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా, కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు. అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.

## రేవంత్ పదవి పోతే...
# బీజేపీలోకి ఆహ్వానిస్తాం

హైదరాబాద్ మార్చ్ 5 (నిఘా న్యూస్) తెలంగాణ బీజేపీ కీలక నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీలోకి వస్తే ఆహ్వానిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వేళ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా తొలగిస్తే పర్సనల్‌గా కలిసి బీజేపీలోకి ఆహ్వానిస్తా అని అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కిషన్ రెడ్డి పై రేవంత్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అసలు తెలంగాణ అభివృద్ధిని కిషన్ రెడ్డి ఎందుకు అడ్డుకుంటారని ప్రశ్నించారు. ప్రధాని మోడీతో ఎవరైనా సఖ్యతగా ఉండాల్సిందే అని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ నేతలు చేతులు ఎత్తేశారని మండిపడ్డారు. గొప్పలకు పోయి గ్యారంటీలు ప్రకటించి. ఇప్పుడు తిప్పలు పడుతున్నారని విమర్శించారు. హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కిషన్ రెడ్డిపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని సీరియస్ అయ్యారు.

## చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతం..
# ఒట్టి మాట

మొదటి పేజీ తరువాయి...

969 టీఎంసీల నీటిని కేటాయించారు. అవి మమ్మల్ని వాడుకొనివ్వండి. అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. మీరు మాట్లాడుతున్నదానికి మీ చేతలకు సంబంధం లేదని సీఎం చంద్రబాబును హరీష్ రావు విమర్శించారు. వైజాగ్ ఉక్కు పరిశ్రమలాగ, మా ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని కాపాడాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చినట్టు పాలమూరు ప్రాజెక్టుకి జాతీయ హోదా అడగాలన్నారు. ఇక్కడ ఉన్న ఎంపీలు పార్లమెంట్లో మౌనం వహిస్తున్నారని, ఇంత జరుగుతున్న సీఎం రేవంత్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని విమర్శలు గుప్పించారు. 8 మంది ఎంపిలున్న బిజెపి మాట్లాడదు. కాంగ్రెస్ ఎంపిలు నిలదీయడం లేదని మండిపడ్డారు.

## నిధుల వేటగాడు...
# బాబు ఢిల్లీలో బిజీ

మొదటి పేజీ తరువాయి...

ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కూటమి ఎంపీలు కూడా పాల్గొన్నారు. చంద్రబాబుతో సమావేశంపై నితిన్ గడ్కరీ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం కొనసాగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేపట్టామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారని గడ్కరీ వెల్లడించారు.

# సీఎంను కలిసిన సీపీఐ బృందం

హైదరాబాద్ మార్చి5(నిఘా న్యూస్) సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే ఆయా పార్టీలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబించవని అన్నారు. అదే సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో మాట్లాడి సానుకూలంగానే స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడే...
# కాంగ్రెస్ క్రమశిక్షణ తప్పాడు

మొదటి పేజీ తరువాయి...

చేశాడు. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడిన్నైన నన్ను పిలవలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఇటీవలే సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పార్టీ నుంచి ఎమ్మెల్సీ మల్లన్నను సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పలు సభల్లో రెడ్లను తీన్మార్ మల్లన్న బహిరంగంగా విమర్శించిన నేపథ్యంలోనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సంఘం తెలిపింది.

## నేడు అప్పులు చేసి...
# జేబులు నింపుకుంటున్న రేవంత్

15 నెలల కాలంలోనే

రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు

హైదరాబాద్ మార్చి 5 (నిఘా న్యూస్) నాడు బీఆర్ఎస్ చేసిన అప్పులపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణ తగ్రీడమ్మీమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్దాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి. కరెంటుకు కోతలు వేసి గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వరాన్ని ఎండబెట్టి పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టి.. శ్రీశైలం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు,నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

# రాహుల్‌తో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు

## సమయం ఇచ్చినా స్పందించలేదు
## మంత్రి సీతక్క ఆగ్రహం

హైదరాబాద్ మార్చి 5(నిఘా న్యూస్) ఎఐసీసీ అధినేత రాహుల్ గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకల్కె మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని, అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పొల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండిరచారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్

# మహిళలు విద్యార్థులకు.. భద్రత కల్పిస్తున్న షీ టీమ్

**జిల్లా ఎస్పి అఖిల్ మహజన్**

**రాజన్నసిరిసిల్ల, మార్చ్ 5 (నిఘా న్యూస్):** జిల్లాలోని విద్యాసంస్థలలో మహిళలు పని చేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు గడిచిన నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు, 5 పెట్టి కేసులు నమోదు. వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 87126 56425 పిర్యాదు చేయండి. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లాలో మహిళల విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పొక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి, మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది. గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో విద్యార్థిని, మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 3 కేసులు,5 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న, ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థునులు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్యైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆకతాయిలు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లో ఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడినా ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు. జిల్లాలో విద్యాసంస్థల వద్ద షీ టీం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బైక్‌లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మృతురాలికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, మార్చి 5 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామ పంచాయతీకి చెందిన మూతి పుల్లయ్య కుమార్తె గౌతమి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడువగా, వారి పార్థివ దేహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ పాయం స్వాతి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఇల్లందు సీఐ

**ఇల్లందు, మార్చి 5(నిఘా న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కాగా., ఇల్లందు సుదిమల్ల టి టి డబ్ల్యూ ఆర్ జె సి పరీక్ష కేంద్రానికి విద్యార్థిని విద్యార్థులు హాజరవుతున్నారు. అక్కడే ఉన్న ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ హ్యాండ్ క్యాప్ విద్యార్థి పరీక్ష కేంద్రానికి చేరేందుకు ఇబ్బంది పడుతుండగా ఇల్లందు సీఐ తన చేతులతో విద్యార్థికి సాయం అందించి, ఆ విద్యార్థి పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి సహాయం అందించారు. ఒక మంచి మానవత వాదిగా తన బాధ్యతను నిర్వర్తించి, అందరికీ ఆదర్శంగా నిలిచారు. పోలీస్ అధికారి అంటే కేవలం చట్టాన్ని అమలు చేసే వ్యక్తి కాదు సమాజానికి తోడుగా నిలిచే వ్యక్తి అనేలా నిరూపించారు. అక్కడున్న విద్యార్థిని విద్యార్థులు పలువురు అభినందించారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల కౌన్సిలింగ్

**సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**సిద్దిపేట మార్చ్ 5 (నిఘా న్యూస్):** సిద్దిపేట సిద్దిపేట పట్టణం ఓల్డ్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ పార్కింగ్ స్థలంలో ఆటోలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా ఆటోలు పార్కు చేయవద్దని సూచించారు. ఆటో డ్రైవర్ క్రమశిక్షణతో ఆటోలు నడపాలని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఇతర వాహనదారులకు మరియు పాదాచారులకు ఇబ్బంది కలగకుండా ఆటోలు పార్కు చేసుకోవాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. రాంగ్ సైడ్ ఆటో డ్రైవింగ్ చేయవద్దని తెలిపారు. సెల్ఫోన్ మాట్లాడుతూ ఆటోలు నడపవద్దని సూచించారు. ఆటోలలో పెద్ద పెద్ద సౌండ్ బాక్సులు పెట్టవద్దని తెలిపారు. కెపాసిటీకి మించి అటోలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 20 ఆటోలకు ఎంవి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు

**ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి**

**ఉప్పల్, మార్చి 5 (నిఘా న్యూస్):** వేసవిలోనూ నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ముందుస్తుగా కావాల్సిన ఏర్పాట్లను చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కాలనీలలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నట్టుగా చెప్పారు. బుధవారం ఉప్పల్ డివిజన్ లో 100 కె.వి. విద్యుత్ ట్రాన్సుఫార్మర్ ను కార్పొరేటర్ ప్రారంభించారు. సరఫరాను ప్రారంభించి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరాతో తీవ్ర అసౌకర్యానికి గురైతున్న ఉప్పల్ హిల్స్ వాసులకు కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో 100 కె.వి. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు.దీంతో కాలనీలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్ గోవింద్ కుమార్ స్వామి ,అబ్భయ్య ,తుమ్మల దేవి రెడ్డి ,గురిగి సత్తయ్య తొంట శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి టి విజయ్ సింగ్ ఎస్ రామస్వామి డి యాదగిరి, మురళి టి మల్లేష్ కే మధు. రాము కే బీరయ్య, రాములు, మహేష్, లావణ్య, సరిత, సుమ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల చంద్ర మౌళికి అఖిలపక్ష నేతల నివాళులు

**ఇల్లందు, మార్చి 5(నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలో ఏక్తా హౌస్‌లో మాచర్ల చంద్రమౌళి సంతాపసభను. బంధం నాగయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు దిండిగల రాజేందర్,మడత వెంకట్ గౌడ్, భాస శ్రీనివాస్, రంగనాథ్,అబ్దుల్ నబీ, షేక్ యాకుబ్ షావలి,సుదర్శన్ కోరి,ముద్రగడ వంశీ,చందవత్ రమేష్ ,మల్లెల వెంకటేశ్వర్లు ఉద్యమ నాయకులు రమేష్ గౌడ్,కొత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాచర్ల చంద్రమౌళి (సీఎం)గా ఇల్లందు పట్టణ ప్రజలకు సుపరిచితుడు అన్నారు. అప్పటి చైర్మన్ వినయ్ కుమార్ హయాంలో వార్డు కౌన్సిలర్ గా పని చేసిన చంద్రమౌళి ఇల్లందు పట్టణ అభివృద్ధికి కృషి చేశాడని అన్నారు. తెలుగుదేశం పార్టీలో మంచి క్రమశిక్షణతో నికార్సైన కార్యకర్తగా పసుపు చొక్క ధరించి భుజంపై కండువాతో నిత్యం ప్రజల మధ్య ఉంటూ గుర్తింపు పొందిన కార్యకర్తగా,అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తెలుగుదేశం కార్యకర్తగా గుర్తింపు పొందారని అన్నారు.చంద్రమౌళి గుండెకు సంబంధించిన అనారోగ్యంతో హైదరాబాదులో వైద్యం పొందుతూ తుది శ్వాస విడిచారన్నారు. తన అంతక్రియలు ఇల్లందులో చేసి ఉంటే బాగుండేదన్నారు. అందరికీ సుపరిచితుడైన చంద్రమౌళి మా అందరి కడచూపుకి నోచుకోకుండా అయిందని బాధపడ్డారు. మడత వెంకట్ గౌడ్ చంద్రమౌళి సంతాప సభను ఏక్తా హౌస్ లో ఏర్పాటు చేయడంవల్ల ఈ విషయాన్ని పట్టణంలో ఉన్న పుర ప్రముఖులందరూ హాజరై చంద్రమౌళి ఫోటోకు పూలమాలలతో నివాళులర్పించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రభునాథ్ యాదవ్,అంజయ్య గౌడ్ మరియు ఏక్తా హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

**వల్లివేడు పంచాయతీ మహిళలతో ముఖాముఖి**

**టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి**

**చంద్రగిరి, మార్చి 5 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం వల్లివేడు, ఈ-పాలగుట్టపల్లి, పేరసానిపల్లి పంచాయతీల లోని పిల్లలతో ముఖాముఖి కార్యక్రమం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి,టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి బుధవారం నిర్వహించారు.కార్యక్రమంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డి విచ్చేసి మాట్లాడారు.మహిళలతో ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన మహిళా నేత పులివర్తి సుధా రెడ్డికి మహిళలు హారతులు పట్టి,గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో వెలసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి,దర్శించుకొన్నారు. ముఖాముఖి కార్యక్రమంలో టిడిపి పాకాల మండల మహిళా అధ్యక్షురాలు చాముండేశ్వరి,చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలో వల్లివేడు పంచాయతీలో ముస్లిం కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్, డ్రైనేజీ, లైట్లు మరమత్తులు చేసిందని పేర్కొన్నారు. ముస్లిం కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ మరమత్తులు చేసి,త్రాగునీటి సమస్యను పరిష్కరించారని అన్నాను. ముస్లింలు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు. మహిళలు, చదువుకున్న ప్రతి ఒక్కరూ వ్యాపారవేత్తగా ఎదగాలని పేర్కొన్నారు. పాకాల మండలంలో మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమము ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెంది, కుటుంబానికి ఆసరాగా నిలవాలని అన్నారు. చదువుకున్న యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీలలోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకొని, పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, స్థానిక టిడిపి నేతలు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు,స్థానికులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు చేపడతాం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**చిలుకానగర్, మార్చి 5 (నిఘా న్యూస్):** దోమల నివారణ కు అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్లోని హైకోర్టు కాలనీలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ చెరువులో వేసే కార్యక్రమం, డ్రోన్ తో చెరువులో దోమల నివారణ కు స్ప్రే చేయించే కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, గీతతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గుర్రపు డెక్క, చెత్త కారణంగా విపరీతంగా పెరిగిన దోమల వల్ల బస్తి, కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని. బుధవారం ఎంటమాలజీ అధికారులతో పర్యవేక్షించి, గుర్రపు డెక్క తీయడంతో పాటు ఆయిల్ బాల్స్ ను, డ్రోన్ ద్వారా దోమల నివారణకు రసాయనాల పిచికారి చేయడం జరుగుతుందని అన్నారు. లార్వా పెరుగుదల దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగినదని ఆయన తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని చెరువులలో గుర్రపు డెక్కను తొలగించాలని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడిన ప్రతిఫలమే ఈరోజు ప్రతి చెరువులో గుర్రపు డెక్కను తొలగించే ప్రక్రియ నిరంతరం జరుగుతుందని అన్నారు. చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపున ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఎల్బీనగర్ జోన్ ఎంటమాలజిస్ట్ రజని, ఏఈ. నరేష్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి, విబి.నరసింహ, కోకొండ జగన్, చేర్యాల శ్రీనివాస్, ఎండి మహమ్మద్, మాస శేఖర్, అల్లిబిల్లి మహేందర్, సకినాల ప్రసాద్, ముధం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు, ఎండీ.షఫీ, బాలేందర్, సుందర్, నర్సింగ్ నేత,శ్యామ్, జిల్లాల ప్రవీణ్, మార్క శీను ,ఆటో బాలు, మహిళా నాయకురాలు ,సైనాజ్, సత్యవతి, శారద, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు అనువైన కేంద్రాల పరిశీలన

**జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**

**సిద్దిపేట, మార్చి 5 (నిఘా న్యూస్):** జాతీయస్థాయిలో నిర్వహించే ఈ నీట్ పరీక్ష కోసం నేషనల్ టెస్టింగ్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం పరీక్ష కేంద్రాలలో గల గదుల సంఖ్య, పార్కింగ్ సౌకర్యం, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా ఫర్నిచర్‌లను పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు పలు కాలేజీలను పరిశీలించారు. వీటిలోంచి అన్ని సౌకర్యాలతో కూడిన మూడు సెంటర్లను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ వెంట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్,ఈడిఎం ఆనంద్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన సిపి అనురాధ

**సిద్దిపేట, మార్చ్ 5(నిఘా న్యూస్):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్, 2023 అమలు సిద్దిపేట పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలు ఎన్సాన్ పల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, బాయ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో మహిళా దినోత్సవ వేడుకలు

**మల్లాపూర్, మార్చి 5(నిఘా న్యూస్):** మల్లాపూర్‌లో స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి మహిళలకు ఉప్పల్ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక స్త్రీ తన ఇంటితో పాటు సమాజాన్ని దేశాన్ని అభివృద్ధి చేస్తుందని స్త్రీలు ప్రతి రంగంలో అగ్రస్థానంలో నిలిచే మంచి నిర్వాహకులుగా పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్నారని మహిళలు నిరంతరం శ్రమిస్తూ విశ్రమించరని స్త్రీల వలన భావితరాలకు శిక్షణ, రక్షణ కలుగుతాయని అన్నారు. అనంతరం స్నేహ మహిళా మండలి ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, యాదవ్, శ్రీశైలం యాదవ్ బోదాసు నరేష్, చంద్ర శేఖర్, మురళి రణమ, చంద్రం మహిళ మండలి అధ్యక్షురాలు మదన, సుజాత, భారతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జనసేన సన్నాహక సమావేశం

### ఎమ్మెల్యే బలరామకృష్ణ

**కోరుకొండ, మార్చి 5 (నిఘా న్యూస్):** జనసేన పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం స్ట్రైక్ రేట్ తో ఘనవిజయం సాధించిన తర్వాత జరుపుకునే మొట్టమొదటి 'జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం. ఈ సంవత్సరం ఓ ఉత్సవంలా జరిపించాలని అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ పెద్దల నిర్ణయం. కావున అందులో భాగంగా ఆవిర్భావ సభ విజయవంతం కోసం రాజానగరం నియోజవర్గం నుండి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశం జరుగుతుంది. గనుక ఈ ఆవిర్భావ సభ విజయవంతం చేయడంపై శ్రేణులకు దశా దిశా నిర్దేశం చేస్తారు. కావున సీనియర్ నేతలు, జన సైనికులు, వీర మహిళలు, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీ వారు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని ఈ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన అన్నారు.

# అనంతగిరి ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్‌గా రమేష్

**అనంతగిరి, మార్చ్ 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గా విప్పర్ల రమేష్ బాధ్యతలను బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాస్ సారథ్యంలో హెచ్ఎం భాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.పాఠశాల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతామని చెప్పారు.

# మధ్యాహ్నం భోజనంలో దుమ్ము ధూళి

### త్వరలో వంటగది నిర్మిస్తాం : ఎంఈఓ

**నారాయణపేట, మార్చు 5 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో వంటగది లేక పాఠశాల ముందు చెట్టు కింద గాలి ధూళిలో వంట చేయడం జరుగుతుంది గాలి ధూళి వలన ఇబ్బందులకు గురవుతున్నారు. గాలి వచ్చినప్పుడు వంటలు ఎచ్చిపచ్చిగా వంటలు అవుతున్నాయని గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన సంబంధించిన అధికారులు త్వరలో పాఠశాలలో వంటగది ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై మండల విద్యాశాఖ అధికారిని వివరాలు కోరగా త్వరలోనే వంటగది ఏర్పాటు చేస్తామని మండల విద్యాశాఖ అధికారి అనిల్ గౌడ్ తెలియజేశారు.

# జైభీమ్ జైరామ్... జయంతుల ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా సూర్యం

**రాజేంద్రనగర్, మార్చి 5(నిఘా న్యూస్):** జైభీమ్ జైరామ్ జయంతుల ఉత్సవ కమిటీ-2025 సంవత్సరంకు గాను నూతన కమిటీని మంగళ వారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ప్రేమావతి పేట్ గ్రామా నికి చెందిన ఎడ్లకాడి సూర్యం ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్య దర్శిగా శివరాంపల్లి గ్రామానికి చెందిన దాసరి రమేష్,కో, శాధికారిగా రాజేంద్రనగర్ కి చెందిన మంగలారం శ్రీనివాస్ లను కమిటీ ముఖ్య సలహాదారుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ, పోతురాజు యాదయ్య, క్యాసారం శంకర్ రావు మాదిగ, కోరని దయానంద్, పలుగుచెరువు మహేష్,పచ్చ నర్సింగ్ రావు ఈ నూతన కమిటీని ప్రకటించిన వారిలో ఉన్నారు.

## ప్రత్యామ్నాయం చూపిస్తే...

# ఫుట్ పాత్ కబ్జాలను వదులు కుంటాం

### మున్సిపల్ కమిషనర్‌ను వేడుకున్న చిరు వ్యాపారస్తులు

తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

యధేచ్ఛగా ఫుట్ పాత్ ల ఆక్రమణ

**తూప్రాన్, మార్చి 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారి మరియు ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ వ్యాపారస్తులు బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా కొన్ని సంవత్సరాల నుండి ఫుట్ పాస్ ను అడ్డాగా చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారని మున్సిపల్ అధికారులు, పోలీస్ బృందం ప్రధాన రహదారి, ఫుట్ పాస్ ఆక్రమణ చట్టరీత్యా నేరమని ఇకమీదట రహదారిని ఫుట్ పాత్ ను ఆక్రమించ రాదని మున్సిపల్ కమీషనర్ గణేష్ రెడ్డి, ఎస్ ఐ. శివానందం సూచిస్తూ నోటీసుల ద్వారా షరతులను జారీ చేయడం జరిగింది. కోట్లా రూపాయలను వెచ్చించి ప్రజల సౌకర్యార్థం ఫుట్ పాత్ ను ప్రభుత్వం నిర్మించిందని దీనిని ఆక్రమించి వ్యాపారాలు చేయడం నేరమన్నారు. ఇందుకుగాను మున్సిపల్ వద్దకు ఫుట్పాత్ వ్యాపారస్తులు చేరుకొని మాకు ప్రత్యేకమైన స్థలాలను ఏర్పాటు చేసి ఇవ్వాలని గత కొంతకాలంగా మేము ఫుట్ పాస్ పైన వ్యాపారాలు చేసుకునే జీవనం కొనసాగిస్తున్నామని ఇప్పుడు ఏకంగా ఇక్కడ నుండి తీసివేయమంటే మేము ఎక్కడికి వెళ్లి జీవిస్తామని వారు మున్సిపల్ కమిషనర్‌ను తమ గోడును వెల్లబోసుకున్నారు. మాకు ఏదో ఒక వ్యాపార సముదాయాన్ని కేటాయించాలని వారు కోరారు.

# రహదారుల మరమ్మత్తులు చేపట్టండి

### నియోజకవర్గ ఇన్చార్జ్, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి 5(నిఘా న్యూస్):** డివిజన్ పరిధిలో రహదారులపై ఏర్పడిన గోతులకు అలాగే డ్రైనేజీ వ్యవస్థకు మరమ్మతులు చేపట్టాలని జలమండలి,ఎస్బి, జీహెచ్ఎంసీ అధికారులను నియోజకవర్గ ఇన్చార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మైలర్దేవపల్లి డివిజన్ పరిధి బుద్వేల్‌లో స్థానికుల విజ్ఞప్తి మేరకు అధికా రులతో కలసి పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేపట్టాల్సిన అధికారుల లోపంతోనే రహదారులు డ్రైనేజీ వ్యవస్థ శిదిలావస్తకు చేరాయని ఆరోపించారు. వీలైనంత త్వరగా డ్రైనేజ్ వ్యవస్థ మరుమత్తు పనులు రోడ్లపై ఉన్న గుంతలను పుడ్చాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. తమకు చెడ్డ పేరు తెచ్చేవిధంగా అధికారులు నడుచుకుంటే సహించేది లేదన్నారు.ప్రజలకు ఇబ్బందులు తలెత్తితే ఉరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి, ఎస్బి, అధికారులు రేణుక, సూపర్వైజర్ వినయ్, జీహెచ్ఎంసీ ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, సిబ్బంది, స్థానిక నాయకులు జోగి రవి, శ్రీకాంత్ రెడ్డి ప్రభుదాస్, పురుషోత్తం, రాకేష్, శ్రీకాంత్ రెడ్డి, పాండు యాదవ్, శంకర్ మాలతి, ప్రసాద్, సిద్దప్ప,రాజు, రఘురెడ్డి, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున నగర్ సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రం

- పంచాయతీగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారానికి నోచుకున్నాయి
- సిపిఎం నాయకులు చింతల యాదయ్య ఎన్ సబిత

**ఘట్‌కేసర్, మార్చి 5 (నిఘా న్యూస్):** మల్లికార్జున నగర్ కాలనీ సమస్యలపై పోచారం మున్సిపల్ కమిషనర్కు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్. సబిత బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కాచవానిసింగారం గ్రామంలో గత కొంతకాలంగా వాళ్లు సమస్యలపై కాలనీవాసులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఉదాహరణకు నీటి సమస్య, డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు, దోమలతో నిత్యము వారు సతమతమవుతున్నారని వివరించారు. ఈ గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపినప్పటి నుంచి ఎలాంటి సమస్యలను పరిష్కారం చేయడంలో మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు గ్రామపంచాయతీ ఉన్నప్పుడు మురికి కాలువలు వీధిలైట్లు రోడ్లు మంచినీటి సమస్యలు లేకుండా సక్రమంగా చూశారని గ్రామస్తులు పేర్కొన్నారు. మున్సిపాలిటీ అయిన తర్వాత మా గ్రామాన్ని పట్టించుకునే నాధుడే లేడని వారు విమర్శించారు. ఇప్పుడున్న కమీషనర్ హెచ్ఎండిఏ కాలనీల పైన పెట్టిన దృష్టి, మా గ్రామంలో పెట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కమిషనర్ స్పందించి వెంటనే మీ కాలనీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కాలనీ ప్రెసిడెంట్ ఆనంద్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సూరజ్, జనరల్ సెక్రెటరీ రవీందర్, జాయింట్ సెక్రెటరీ ఫణీంద్ర, ట్రెజరర్ చందు గౌడ్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ శ్యాంసుందర్, బాలరాజు, నాగేంద్ర, హరిప్రసాద్, కేశవ్, రాకేష్, జావీద్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్రెషర్స్ డే సంబరాలు

**భువనగిరి, మార్చ్ 5(నిఘా న్యూస్):** భువనగిరి పట్టణ కేంద్రంలో వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగం లో ఫ్రెషర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఫౌండర్ స్వర్గీయ దరిపల్లి అనంత రాములు చిత్ర పటానికి పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనం తరం వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైందని ఈ దశలోనే విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు వారిలో దాగి ఉన్న ఇన్నోవేషన్లను విజయవంతం చేసే దిశగా ఉంటామని అన్నారు. వాత్సల్య కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మీ లక్ష్యాలను సాధించినప్పుడే జీవితం సార్థకం అవుతుందని ప్రతి విద్యార్థి వారి లక్ష్యాలను ఎంచుకొని దానిని నెరవేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. క్యాంపస్ ప్లేస్మెంట్లలో విద్యార్థులందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా మాపై బాధ్యత ఉందని, దాన్ని ఖచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. ప్రతీ సంవత్సరం జాబ్ మేళాలు నిర్వహించి విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ప్రిన్సిపల్ బివి రెడ్డి మాట్లాడుతూ 100శాతం మార్కులు సాధించే దిశగా విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దరమే మా లక్ష్యం అన్నారు. తదనంతరం విద్యార్థులు ట్రెడిషనల్ దుస్తులతో ర్యాంప్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రిన్సిపల్ బివి రెడ్డి, అకాడమిక్ ఇన్చార్జ్ గొల్లపల్లి సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేందర్ రెడ్డి, వెంకటేష్, రామాంజనేయులు, శృతి, నర్మద, కరుణాకర్, ప్రగతి, రేఖ, పరమేశ్వరి, శ్రీధర్ బాబు,సునీల్, భవాని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ గోపాలకృష్ణ, చంద్రశేఖర్, కావ్య, శంకర్, కల్పన, స్నాపిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.

# గుళ్లలో చోరీకి పాల్పడుతున్న వ్యక్తికి రిమాండ్

**ముస్తాబాద్, మార్చి 5(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలంలోని సమీప గ్రామాలైన గూడూర్, మొర్రాయిపల్లె గ్రామాలలో తాళం వేసి ఉన్న గుళ్లలో చొరబడి హుండీ డబ్బులు గుడిలోని విలువైన వస్తువులను దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. దేవాలయ సొమ్మును అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్న దొంగ మండలంలోని తెర్లుమద్ది గ్రామానికి చెందిన మామిండ్ల ఆంజనేయులు అను వ్యక్తిని బుధవారం ముస్తాబాద్ శివారులోని ఏఎమ్ఆర్ గార్డెన్ వద్ద పోలీసులు పట్టుకొని రిమాండ్ కు పంపినామని మండల ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.

# బి- బ్లాక్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రావణి

**మల్లాపూర్, మార్చి 5 (నిఘా న్యూస్):** అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ ఆదేశాలు మేరకు రాష్ట్ర అధ్యక్షులు మేగీల్ సునీత రావు సూచనల మేరకు మహిళ కాంగ్రెస్ అత్యధిక సభ్యత్వ నమోదు చేసినందుకు ఓల్డ్ మల్లాపూర్ డివిజన్ కు చెందిన కె.శ్రావణి గౌడ్ ను మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి నియమించారు. ఈ సందర్భంగా శ్రావణి గౌడ్ మాట్లాడుతూ పార్టీలో పని చేసే వారికి సరియైన న్యాయం జరుగుతుందన్నానికి నా నియామకమే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రావడానికి సహకరించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు పదవి రావడానికి సహకరించిన మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ప్రతిష్ట కోసం శాయశక్తుల కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందేలా అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు.

# కాలువలో పడి యువకుడి మృతి

**మొవ్వ, మార్చ్ 5 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం కాజ సమీపంలో గల ఐనంపూడి డ్రైన్లో యువకుడి మృతదేహం లభ్యమైంది. గ్రామస్థులు తెలిపిన మేరకు, కాజకు చెందిన రాజులపాటి రాజేష్ (27) కాలువలో శవమై కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మృతుడిపై కూచిపూడి పోలీస్ స్టేషన్లో పలు కేసులు ఉన్నాయన్నారు. హత్యా లేక ఆత్మహత్యా అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్రమణ్యం తెలిపారు.

# నిశాంత్ కుటుంబానికి క్రాంతి యూత్ చేయూత

**ముస్తాబాద్, మార్చి 5(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జంగ భూమయ్య కుమారుడు జంగ నీశాంత్ తంగళ్లపల్లి మండలం సారంపల్లి వద్ద గత 10 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా అతని కుటుంబ సభ్యులకు క్రాంతి యూత్ సభ్యులు 10,600ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.మృతుని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులను ఓదాస్తూ ధైర్యం చెప్పారు. నిశాంత్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, బాలకిషన్, దేవరాజ్, ప్రశాంత్, అంజి, నరేష్, నరేష్, శ్రీకర్, నరేష్, మహేష్, బాలకిషన్, శివ, నాగేష్, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో పోరపాట్లకు చోటు ఇవ్వకూడదు

### జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**పహాడీషరీఫ్, మార్చి 5(నిఘా న్యూస్):** ఇంటర్ పరీక్షలు ఎలాంటి పోరపాట్లు జరగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు. బుధవారం జల్పల్లి మున్సిపాలిటీ పరిధి షాహినగర్‌లోని ఓ.ఎస్ కాలేజీలో, అలాగే పలుచోట ఇంటర్ పరీక్షలు జరుగుతున్న సెంటర్లను పరిశీలించి అక్కడి ఏర్పాట్లపై పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులపై కమిషనర్ వెంకట్రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైన తక్షణమే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసులకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్‌తో తరలించాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, అనుమతించొద్దని తెలిపారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**పెబ్బేరు, మార్చి 5 (నిఘా న్యూస్):** స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. బుధవారం పెబ్బేరు మండలం రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ రాములు మాట్లాడుతూ పాఠశాలలు చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాటలు బోధించడం జరిగిందన్నారు. కలెక్టర్ గా ఎండి రాజా బేగం, డిఈఓ నందకిషోర్, ఎంఈఓ చైతన్య కృష్ణ, ప్రధానోపాధ్యాయులు నర్మదా, మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొల్లూరు

**మల్లాపూర్, మార్చి 5 (నిఘా న్యూస్):** అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ ఆదేశాలు మేరకు రాష్ట్ర అధ్యక్షులు సునీత రావు సూచనల మేరకు మహిళ కాంగ్రెస్ అత్యధిక సభ్యత్వ నమోదు చేసినందుకు మల్లాపూర్ డివిజన్‌కు చెందిన కొల్లూరి సోనిని మల్లాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా కొల్లూరి సోనీని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోనీ మాట్లాడుతూ పార్టీలో పని చేసే వారికి సరియైన న్యాయం జరుగుతుందన్నానికి నా నియామకమే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. నాకు పదవి రాక రాకడ రావడానికి సహకరించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు పదవి రావడానికి సహకరించిన మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ప్రతిష్ట కోసం శాయశక్తుల కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందేలా అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు పాటుపడతా నన్నారు.

# ఎమ్మెల్సీ ఘన విజయంతో కూటమి నేతల సంబరాలు

**పెదపూడి, మార్చి 5 (నిఘా న్యూస్):** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో పెద్ద రామాలయం సెంటర్ వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించిన తరుణంలో విజయానికి సహకరించిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఆత్మకమిటీ చైర్మన్ సింగినీడి నాగ తిరుపతి రావు దత్తుడు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ఘన విజయంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆయన ఆదేశాల మేరకు నియోజవర్గంలో మేము పనిచేయడం జరిగిందని ఈ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ 1,24,702 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థిపై 77,461 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.

ఈ గెలుపుతో నియోజకవర్గంలో కూటమి బలం మరింత పెరిగిందని అనపర్తి నియోజవర్గం పట్టభద్రులకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ సానా శ్రీను,పాఠంశెట్టి వెంకటేష్, అడబాల బుజ్జి, బుద్దాల మణికంఠ, ముమ్మిడి శ్రీను, కే గంగ, పేపకాయల రామకృష్ణ, తోటకూర చక్కర దొర, బండి శ్రీనివాస్, పేపకాయల సత్తిబాబు, మేడిశెట్టి రాజు, ఆకుల సత్తిబాబు, ఆకులు బాలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పునాదికి భూమి పూజ

### సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కృషిచేసిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

**ఏటూరు, నాగారం మార్చి5 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన గ్రామ పంచాయతీ సెక్రటరీ మంజుల ఆధ్వర్యంలో మండలంలోని ముళ్లకట్ట గ్రామ పంచాయతీ పరిధిలోని రాంపూర్, ముళ్లకట్ట, గుర్రంపేట గ్రామస్తులకు 120ఇందిరమ్మ ఇండ్లు మంజూరై పునాదికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట గ్రామపంచాయతీలోని ముళ్లకట్ట,రాంపూర్ గుర్రంపేట మూడు గ్రామాలకు కలుపుకొని 120 ఇండ్లు మంజూరైనవి కాగా బుధవారం గ్రామంలోని ఈసం అనురాధ, అర్రెం సుశీల స్థలాలలో ఇందిరమ్మ ఇళ్ల పునాది,భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.అదేవిధంగా నిరుపేదలు గత పది సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాలేదని, ముల్లకట్ట గ్రామ పంచాయతీకి ఏకంగా 120 ఇండ్లు మంజూరు చేయడంతో మంత్రి సీతక్కకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్, కన్నాయిగూడెం జడ్పిటిసి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు లక్కీ,మండల సహాయ కార్యదర్శి ఈసం జనార్దన్, మండల ఎస్టీ సెల్ సహాయ కార్యదర్శి సోనప కిరణ్,గ్రామ కమిటీ అధ్యక్షురాలు ఈసం ఇంద్ర, ఈసం సారయ్య, మడప ప్రవీణ్, బొగ్గం నాగేందర్,బట్టు సూరిబాబు, ఈసం రాజు, సోనప సూరిబాబు, బొగ్గం ముత్తయ్య, వావిలాల చిరంజీవి, వావిలాల సత్యం, మంతెన వెంకటేష్, తొలేం అర్జున్, గడిగ శ్రీకాంత్, ఈసం శ్రీధర్, బొగ్గం నవీన్, మడప మంగమ్మ,మడే లక్ష్మీనారాయణ,చింత నర్సింగరావు, రాంబాబు, రమేష్, సత్తమ్మ, సమ్మక్క, ప్రమీల, నర్సయ్య, నర్సక్క, కాంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి నిరంతరం తోడ్పాటు

**రాజేంద్రనగర్, మార్చి 5(నిఘా న్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, శంషాబాద్ లో సిరి స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో మాజీ మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం వారు మహిళా దినోత్సవ గురించి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారన్నారు.ఇది హర్షించదగ్గ విషయమే అయిన అక్కడక్కడ కొన్ని చోట్ల ఆడవారికి జరుగుతున్న అఘాయిత్యాలను, అన్యాయాలను ఎదుర్కొనుటకు మీరు నారి శక్తితో అబలలు కాదు సబలలుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మహిళలు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకుని ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, సిరి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతా రామాంజ నేయులుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**తూప్రాన్, మార్చి 5 (నిఘా న్యూస్):** తూప్రాన్ గీతా స్కూల్ చైర్మన్ పిన్నాక రామాంజనేయులు కు ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ గ్రీనరీ అటల్ టింకరింగ్ ల్యాబ్ లలో దేశంలోనే మొదటి విద్యా సంస్థగా గుర్తింపు పొందినందుకు గాను గౌరవ డాక్టరేట్ ను ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ చైర్మన్ స్వాతి వల్లివాల్ సభ్యులు పంకజ్ కుమార్ ఆరాధన ఆరోరా చేతుల మీదుగా అందుకున్నారు. బుధవారం ఢిల్లీలోని తీన్ మూర్తి భవన్ ప్రధానమంత్రి సంగ్రహా ఆలయంలో జరిగిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు, మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని గీత స్కూల్ కి జాతీయ స్థాయి అవార్డుతో పాటు గౌరవ డాక్టరేట్ అందుకోవడం ప్రముఖులు అభినందించారు. గత 31 సంవత్సరాలుగా తూప్రాన్ గీత విద్యాసంస్థ అందిస్తున్న అమూల్యమైన సేవలకుగాను ఈ అవార్డు లభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పిన్నక రామాంజనేయులు తెలిపారు. 31 సంవత్సరాలుగా విద్యారంగంలో సుదీర్ఘ సేవలు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ, నాణ్యమైన విద్య, పేద, మధ్యతరగతి పిల్లలకు అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్య, ప్రతి సంవత్సరం 120 మంది విద్యార్థులకు తగ్గకుండా ఉచిత విద్యాబోధన, 2016లో దేశవ్యాప్తంగా మంజూరైన ఏటీఎల్ ల్యాబ్ లలో దక్షిణ భారత దేశంలో మొదటి దశలోనే ఏటీఎంను పొందిన విద్యాసంస్థగా గుర్తింపు, మొదలగు అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డును అందజేశారు. తమ పాఠశాలకు అవార్డు రావడం రామాంజనేయులుకు డాక్టరేట్ బహుకరించడం గర్వంగా ఉందని ఇకముందు మరింత విస్తృత సేవలు అందిస్తామని పాఠశాల చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు బి. రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి.హెచ్. వెంకటకృష్ణ రావులు తెలిపారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# కరకుదురులో ఉచిత వైద్య శిబిరం

**పెదపూడి, మార్చి 5 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ వారి ఆధ్వర్యంలో మేడ్చేస్ సంజీవి హాస్పిటల్ కాకినాడ వారిచే పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో పాఠంశెట్టి కాశీ రాణి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనపర్తి నియోజక వర్గం మహిళ అధ్యక్షురాలు జుత్తుక సూర్య కుమారి విచ్చేసి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జుత్తుక సూర్య కుమారి,పాఠం శెట్టి కాశీరాణి, పెండెం శ్రీదేవి, నూకల భానుమతి మాట్లాడుతూ పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠం శెట్టి కాశీ రాణి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ వారిని గ్రామానికి ఆహ్వానించడం జరిగిందన్నారు, మహిళలు ఎక్కువగా రక్త హీనతకు గురై ఆరోగ్యం సరిగ్గా ఉండకపోవడంతో మెడికల్ క్యాంపు నిర్వహించి వాళ్ల అందరికీ చెకప్ చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అతి మహిళా కూడా ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని గుర్తించాలని, చాలా కుటుంబాలలో ఈరోజు రక్తహీనతతో బాధపడుతున్నారని, ప్రతి ఒక్కరికి బ్లడ్ పర్సెంట్ తక్కువగా ఉంటుందని, తక్కువ కారణంగా తలనొప్పి, కళ్ళు తిరగడం సూచనలు ముందుగానే వస్తాయని, అవన్నీ గుర్తించి ముందుగానే తెలుసుకొని ప్రతి మహిళ కూడా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠంశెట్టి కాశీ రాణి, పాఠంశెట్టి శ్రీనివాస్, జుత్తుక సూర్య కుమారి, సింగినీడి దత్తుడు, సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు,కోసూరి విజయ, గుండు సత్యవతి, పాఠం శెట్టి వెంకటేష్, పాఠం శెట్టి త్రిమూర్తులు, అడబాల బుజ్జి గ్రామస్తులు పాల్గొన్నారు,

# సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

### హాజరైన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, మార్చి 5 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని సుభాష్ చంద్రబోస్ నగర్,కైసర్ నగర్ సిసి రోడ్లను శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు కేపీ వివేకానంద,స్థానిక బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్, కస్తూరి బాలరాజు, కమలాకర్, విజయరామ్ రెడ్డి, పరుష శ్రీనివాస్ యాదవ్, నవాబ్ భాయ్, సాయిబాబా, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ గుప్తా, రాజు యాదవ్,నరేష్ గౌడ్, బాలకృష్ణ, నరసింహ, మసూద్, నయీమ్, అజయ్ గుప్తా, దుల్లప్ప, కరుణాకర్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య, షాకీర్, చందు, నారాయణ చౌదరి, ఉపేందర్, అసీఫ్, రంగారావు, శివ నాయక్, సుజాత, మామి, ఫర్జానా బేగం, షమీమాప, చంద్ర శేఖర్ గౌడ్, మహేష్, మూసాఖాన్, ఇమ్రాన్, మోసిన్, బుచ్చి రెడ్డి, పృద్వి, ప్రసాద్, శేఖర్, ఫేయాజ్, భాయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల ద గుర్తింపు కార్డుల పంపిణీ

**వలిగొండ, మార్చి 5(నిఘా న్యూస్):** వలిగొండ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో జితేందరరెడ్డి కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి. తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా గ్రామపంచాయతీ కార్మికుల బ్రతుకుల్లో మార్పు రావడంలేదని, వారి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. సిఐటియు పోరాట ఫలితంగా కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదలై, ఐడెంటి కార్డు సాధించుకోవడం జరిగిందని సందర్భంగా బుధవారం వలిగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో చేతుల మీదుగా ఐడెంటి కార్డు పంపిణీ చేసుకోవడం శుభపరిణామని అన్నారు. కార్మికుల వేతనాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రతినెలా ఒకటో తేదీని బ్యాంకు ద్వారా వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, మార్చి 7న జరిగే ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు మండల నాయకులు రాదారపు నాయకులు. ఎడవల్లి ఎల్లమయ్య, కొండే నరసింహ,గంగాపురం సురేందర్, ముక్కుర్తి రాములు, బోడ వెంకటేశం,కందుల లింగ స్వామి, సూరారం మధు, చెరుకు అంజయ్య, పోలేపాక లలిత, పావురాల శీను, కలుకూరి స్వామి, నీలం రాజు, రాములు, ఎల్లంకి స్వామి, ఉ క్కుర్తి పుష్ప, రేణుక, శ్రీరాములు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీని కలిసిన తూప్రాన్ నేతలు

**తూప్రాన్, మార్చి 5 (నిఘా న్యూస్):** తూప్రాన్, మనోహరాబాద్ మండల లారీల అసోసియేషన్ సభ్యులు టోల్ ప్లాజా వద్ద వాహనాల సమస్యలపై ఎంపీ రఘునందన్ రావు తో మొరపెట్టుకున్న లారీల యాజమాన్యాలు. ఇందుకుగాను ఎంపీ రఘునందన్ రావు వెంటనే స్పందించి టోల్ ప్లాజా అధికారులతో మాట్లాడుతూ ఇంతకు ముందుకు ఉన్న టోల్ కాంట్రాక్టర్ లోకల్ పాస్ ల నుంచి ఎలాగైతే నడిపించారో అలాగని కొత్త కాంట్రాక్ట్ పాసులు ఇవ్వాలని టోల్ అధికారులతో చర్చించారు. లారీ అసోసియేషన్ సభ్యులు, లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ మండల బిజెపి సీనియర్ నాయకులు ఎంపీ రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులను పరీక్షా కేంద్రానికి చేర్చిన పోలీసులు

**వరంగల్, మార్చి 5 (నిఘా న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్ష రాసేందుకు ఓ విద్యార్థిని జనగాం లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ సెంటర్లో రాయాల్సిన ఓ విద్యార్థిని తప్పుగా జనగామ మండల కేంద్రంలోని ప్రిస్టన్ పాఠశాల రావడంతో కంగారు పడుతున్న విద్యార్థిని గమనించిన ఇన్స్ స్పెక్టర్ దామోదర్ రెడ్డి వెంటనే స్పందించి తన పోలీస్ వాహనంలో విద్యార్థిని సకాలంలో సరైన సెంటర్ చేర్చారు. ఇంటర్మీడియట్ పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ విద్యార్థిని కాజీపేటలోని క్షేత్ర కళాశాలలో సెంటర్లో రాయవలసిన ఓ విద్యార్థి తప్పుగా మడికొండ మండలంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలకు రావడంతో కంగారు పడుతున్న విద్యార్థిని గమనించిన మడికొండ ఇన్స్ స్పెక్టర్ కిషన్ వెంటనే స్పందించి ద్విచక్ర వాహనంలో విద్యార్థిని సకాలంలో పరీక్ష సరైన సెంటర్ కు చేర్చారు.

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట, మార్చ్ 5 (నిఘా న్యూస్):** కొడంగల్ నియోజకవర్గంలో మంజూరైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం కొడంగల్‌లోని కడా కార్యాలయంలో నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలపై వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్‌లు ప్రతీక్ జైన్, సిక్తా పట్నాయక్‌లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు నిర్మాణ పనులు, ఎలక్ట్రిసిటీ, త్రాగు నీరు, భగీరథ మిషన్ పైపు లైన్‌లు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల ద్వారా ఇప్పటికే మంజూరైన వివిధ నిర్మాణ పనులు ప్రారంభించిన వాటిని కాంట్రాక్టర్‌లతో పాటు జాయింట్ ఇన్స్పెక్షన్ పూర్తి అయిన పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇడబ్ల్యూఐడిసి ద్వారా మంజూరరైన బిసి బాయ్స్, డిగ్రీ కళాశాల, బీసీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాల నిర్మాణానికి మొదలు పెట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలనీ అన్నారు. దౌల్తాబాద్ కెజిబివి, పిఎచ్‌సి, బొంరాస్ పేట మండలాల్లో చేపట్టే పాఠశాల భవనము, అంగన్వాడీ, మహిళా సమాఖ్య బిల్డింగ్, గ్రామ పంచాయతీ బిల్డింగ్ పనులకు టెండర్ లను పూర్తి చేయాలనీ, షాదీఖానా నిర్మాణానికి ప్లాన్ తయారు చేయాలని అధికారులను వారు ఆదేశించారు. ఆర్ అండ్ బి ద్వారా చేపట్టే పనులను వెటర్నరీ, వైద్య కళాశాలలకు సంబంధించిన పనులను త్వరలో మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. దుద్యాల, హకీంపేట్ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి, జరుగుతున్న ప్రతి పనికి సంబందించిన ఫోటోలను ప్రతి రోజు గ్రూపులో అప్లోడ్ చేయాలన్నారు. పనులు జరుగుతున్న క్రమంలో ఏవైనా సమస్య లు ఎదురైతే మా దృష్టికి తీసుకు రావాలన్నారు. ముఖ్య%శీ%గా వేసవి కాలం ఉన్నందున త్రాగునీటీ సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కొడంగల్‌లో నూతనంగా నిర్మాణం జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి బిల్డింగ్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, నారాయణ పేట ఆర్డీఓ రామచందర్, పంచాయతి రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత్ నాయక్, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ లీలా వతి, ఈడబ్ల్యూఐడిసి ఇఇ వై.వి రాంకుమార్, ఇంజినీరింగ్ విభాగం ఈఈ లు, డిఇలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లార్డ్స్ ఒలింపియాడ్ వార్షికోత్సవం

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహాన్ని పెంపొందిస్తాయి

**మోత్కూర్, మార్చి 5 (నిఘా న్యూస్):** క్రీడలతో వయస్సు తారతమ్యం లేకుండా, వృత్తిరీత్యా హోదాల భేదం లేకుండా స్నేహభావం, మానసిక ఉల్లాసం, శరీర ధారుఢ్యం పెంపొందడానికి దోహద పడతాయని మోత్కూర్, అడ్డగూడూర్, యాదగిరిగుట్ట ఎస్సైలు డి.నాగరాజు, కే.నాగరాజు, డి.ఉదయ్ కుమార్ అన్నారు.మోత్కూర్ షటిల్ క్లబ్,ఇండోర్ షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన షటిల్ టోర్నమెంట్స్ విజేతలకు బుధవారం ఎస్సైలు షీల్డ్‌లను అందజేశారు. మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం బహుమతుల పంపిణీ కార్యక్రమానికి పాల్గొన్న ముఖ్య అతిథిలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు అన్ని వయస్సుల స్థాయి వారికి ఎంతో అవసరమని, ఉత్సాహానికి, ఆనందానికి దోహద పడుతాయని అన్నారు. క్రీడల నిర్వహణతో క్రీడాకారుల ప్రతిభ,స్ఫూర్తిని వెలికి తీయవచ్చు అన్నారు.

వివిధ శాఖలలోని ఉద్యోగులు నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడిగా ఉండే వారికి క్రీడల ఆడడం వల్ల ఎంతో ఉపశమనం లభిస్తుందని మనసుకు ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. వివిధ రంగాలలోని వ్యాపారులు, యువత, సామాజిక వేత్తలు నిత్యం తెల్లవారుజామున ఆట స్థలానికి వచ్చి ఆటలాడుతూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అభినందనీయమన్నారు. షటిల్ అవుట్డోర్ నిర్వహణలో ఏ విభాగంలో మద్ది సోమేశ్వరులు, అన్నెపు యాకు (ప్రథమ) బయ్యని నరసింహ,సొల్లేటి సోమేశ్ (ద్వితీయ), బి గ్రూప్ విభాగంలో కొత్తపెల్లి వెంకటేశ్వర్లు, ఘనగాని నరసింహ (ప్రథమ), గంధ మల్ల సుమన్, మోత్కూర్ రమేష్(ద్వితీయ), అవుట్డోర్, ఇండోర్ సంయుక్త నిర్వహణలో ఏ విభాగంలో పురుగుల శ్రీను, చేతరాశి వెంకన్న(ప్రథమ),మొరిగాల శ్రీను,బీసు భాస్కర్(ద్వితీయ), బి గ్రూప్ విభాగంలో బరిగల రామచంద్రు,పల్లపు సాయి (ప్రథమ),కూరెళ్ళ రవి,అన్నపు యాకు (ద్వితీయ) బహుమతులను గెలపొందగా రిటైర్డ్ టీచర్ మర్రి రామస్వామి జ్ఞాపకార్థం వారి కుమారుడు మర్రి అనిల్ కుమార్ షీల్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వెలిమినేటి జహంగీర్, మద్ది సోమేశ్వర్, మోత్కూరు రమేష్, బయ్యని నరసింహ, లింగస్వామి, పోచం సోమయ్య, కాపర్తి సైమన్, జాషువా, ఆదిత్య, అశోక్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా లార్డ్స్ ఒలింపియాడ్ వార్షికోత్సవం

బాలాపూర్, మార్చ్ 5 (నిఘా న్యూస్) లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ బ్రాంచ్ బడంగ్పేట్ ఒలింపియాడ్ స్కూల్ లో 20వ వార్షికోత్సవం రిథం 2025 మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుక లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాంధీ ఆసుపత్రి డా. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని తరాల వారికైనా తరగని ఆస్తి విద్య అని అది ఎంత పంచితే అంత పెరుగుతుందని అన్నారు. మరో అతిథి నీలోఫర్ ఆసుపత్రి డా. మంచిరెడ్డి మాధురీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నిరంతరమైన కృషి ఎంతో అవసరమని, జీవితంలో ప్రతీ ఒక్కరికి ఏదో ఒక లక్ష్యం ఉండాలని, అది సాధించాడానికి నిరంతర శ్రమ అవసరమని తెలిపారు. మన్నే నరేష్ కుమార్ ఐ ఎ, ఎస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థిని ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి నిర్విరామంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఈ అభ్యాస్ అధినేత డాక్టర్ ఫణిపవన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలతో విలువైన సమయాన్ని గడిపి, వారి మానసిక ఒత్తిడిని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దాల బీరప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం, వారి ప్రోత్సాహంతో అధ్యాపకుల అహర్నిషలు కృషి, పిల్లల పట్టుదల మా ఈ విజయానికి కారణాలు అన్నారు. అదేవిధంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లార్డ్స్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించే విషయాల్లో ముందు ఉంటామని తెలియజేశారు. డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ విద్య అనేది నిరంతరమైన ప్రక్రియ అని తెలియజేస్తూ తమ ఉపాధ్యాయ సిబ్బంది నిత్య విద్యార్థుల్లా కష్టపడుతూ విద్యార్థులతో మమేకమై విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో సఫలీకృతులు అవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్, బడంగ్పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ సంతోష్, ప్రైమరీ బ్లాక్ ఇన్చార్జ్ రేఖ అన్ని శాఖల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాగీర్ మున్సిపాలిటీలో..

# అక్రమ నిర్మాణం కూల్చివేత

**రాజేంద్రనగర్, మార్చి 5(నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ పి.అండ్.టి కాలనీ స్పెషల్ బ్లాక్ లో జాగీర్ టౌన్ ప్లానింగ్ అనుమతులకు లేకుండ నిర్మిస్తున్న భవనాన్ని బుధవారం జాగీర్ టౌన్ ప్లానింగ్ అధికారులు, జాగీర్ కమిషనర్ శరత్ చంద్ర, ఆదేసారంతో, జేసీబి సహాయంతో కూల్చివేశారు. మళ్ళీ అక్రమ నిర్మాణం చేపడితే కఠినంగా వ్యవహరిస్తామని కమిషన్ శరత్ చంద్ర అక్రదారులను హెచ్చరించారు. జాగీర్ టీపు ఖాన్ బ్రిడ్జ్ నుండి బీజాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై అనుమతులకు విరుదంగా పెద్ద ఎత్తున షేడ్ల నిర్మాణం జరుగుతుందని గతంలో జాగీర్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ షేడ్లు అని కూల్చివేసారని స్థానికులు అన్నారు. అలాంటిది మళ్ళీ ఏధేచ్చగా అధికారుల అండదండలతోనే చకచకా షేడ్ల నిర్మాణా పనులు జరుగుతున్నాయని వాటి పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు నుండి విమర్శలు వెళువెత్తుతున్నాయి. ఆమ్యామ్యాలకు అలవాటు పడి, అక్రమ నిర్మాణాలను సక్రమం చేస్తూ, పైగా ఉచిత సలహాలు ఇస్తూ అక్రమ షెడ్ల నిర్మాణాలను అధికారులు ప్రోత్సహిస్తున్నారని జాగిర్ ప్రజల ఆరోపిస్తున్నారు. అధికారులను మచ్చిక చేసుకుంటే అక్రమ మైన సక్రమమవుతుందా అని జాగీర్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇలా జాగిర్లో పదుల కొద్ది అక్రమ నిర్మాణాలు ఉన్నాయని వాటిపై కూడ తక్షణమే చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అంటున్నారు.

## విశాఖకు నేడు చంద్రబాబు రాక

**విశాఖపట్నం మార్చి 5 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాత్రి విశాఖపట్నం వస్తున్నారు. రాత్రి 11:30 గంటలకు విమానంలో ఇక్కడికి వచ్చి పార్టీ కార్యాలయం ఆవరణలో బస చేస్తారు. మరుసటి రోజు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆయన తోడల్లుడు దగ్గుపాటి వెంకటేశ్వరరావు రాసిన ప్రపంచ చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం గురువారం గీతం యూనివర్సిటీలో ఉంది దానికి హాజరవుతారు ఇతర అధికారిక కార్యక్రమాలు ఇంకా వెల్లడించలేదు.

## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో చలి వేంద్రం ప్రారంభం

**శామీర్‌పేట, మార్చి 5 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ భవన్‌లో చలి వేంద్రం ప్రారంభించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలు, నృత్యము, సాంగ్స్ వంటి కార్యక్రమాలు టిజిఒ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో ముఖ్యతిథిగా విజేందర్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, హరిప్రియ, ఆర్‌డిఒ, ఎల్.విజయ కుమారి డిఈఒ, టిజిఒ అధ్యక్షులు జి.వినోద్ కుమార్, టీజీఒ కార్యదర్శి డా. కురు మూర్తి, రాధిక మేడం, ఎంప్లాయిమెంట్ అధికారి జాన్సి, గోపాల్ రావు యూత్, స్పోర్ట్స్ డిపార్ట్ మెంటు, శివ ప్రసాద్ ఎల్ డి ఎం, రవీందర్ టిజిఒ ఉపాధ్యక్షులు, జిల్లా టీ జి ఓ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. ఆర్ డి ఓ మాట్లాడుతూ మహిళా దైనందిన జీవితంలో మహిళల పాత్ర, మహిళా శక్తి, మహిళల ధైర్య సాహసాలు, ఓర్పు సహనం గురించి వివరించారు

## పద్మశాలీల గోడపత్రిక ఆవిష్కరణ

**మోత్కూరు, మార్చి 5 (నిఘా న్యూస్):** మున్సిపల్ కేంద్రంలోని ఎస్ఎం ఫంక్షన్ హాల్ లో హలో పద్మశాలి చలో హైదరాబాద్ గోడపత్రికను బుధవారం యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్కా వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 9 తేదీన హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో తలపెట్టిన 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. మన చేనేత సంఘ కార్మికుల సమస్యలను, సంఘ ఐక్యతను ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేసేందుకుగాను గ్రామాల నుండి పట్టణాల నుండి పద్మశాలియులంతా పెద్ద సంఖ్యలో సమావేశంకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశికంటి లక్ష్మీ నర్సయ్య, మండల, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం బిక్షపతి, జిల్లా రవి, కొక్కుల సత్యనారాయణ, పోచం కన్నయ్య, చింతకింది శ్రీధర్, మంచే గోవర్ధన్, పోచం జగన్, గుండు ప్రసాద్, వారాల యాదగిరి, వంగరి రాములు వేముల నారాయణ, అనబత్తుల వెంకన్న, తాటి లక్ష్మణ్ కుల బంధువులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో పంట ఋణం కోసం అవకాశం

**మోత్కూరు, మార్చి 5 (నిఘా న్యూస్):** మోత్కూర్ రైతు సేవ సహకార సంఘం సభ్యులు సంఘంలో తీసుకున్న పంట రుణాలు ఆరు నెలల కొకసారి ఏడు శాతం సాధారణ వడ్డీతో చెల్లించి, రెన్యువల్ చేసుకోవాలని సంఘ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన బుధవారం పాత్రికేయులతో మాట్లాడుతూ సకాలంలో వడ్డీ చెల్లిస్తే వడ్డీలో మూడు శాతం తిరిగి బ్యాంకు నుండి రైతు అప్పు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, సకాలంలో చెల్లించని వారికి సం.రానికి రెండుసార్లు చెల్లించాల్సిన సాధారణ వడ్డీ ఏడు శాతం తో పాటు మరో 6 శాతం అపరాధ రుసుము విధించబడుతుందని అన్నారు. సహకార సంఘంలో కొత్తగా పంట రుణాలు తీసుకోవాలనుకున్నవారు పంట రుణం మాఫీ అయిన వారికి తిరిగి అప్పు తీసుకొనుటకు ఈనెల మార్చి 10వ తేదీలోగా అప్పుకు దరఖాస్తు చేసుకోనే అవకాశం కల్పిస్తున్నామన్నారు. రైతులు సంఘ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి కే.వరలక్ష్మి పాల్గొన్నారు.

## కీసర సీఐని కలిసిన జేఏసీ సభ్యులు

**కీసర, మార్చి 5 (నిఘా న్యూస్):** జెఏసి అధ్యక్షుడు జయకుమార్ ఉపాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు సాయినాథ్ గౌడ్ లు శ్రీనివాస్ కీసర పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు.నాగారం మున్సిపాలిటీలో పెరుగుతున్న దోపిడీ కేసులను ఎత్తిచూపుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని జెఏసి సభ్యులు తెలిపారు. ఎండ కలంలో ఎక్కువగా దొంగ తనాలు ఆవుతాయని వాటిని అరికట్టెందుకు, వినతి పత్రంకు సానుకూలంగా స్పందించిన కీసర పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాత్రి పూట గస్తీని పెంచుతామని హామీ ఇవ్వడంతో పాటు వివిధ కాలనీల్లో చేయాల్సినవి, చేయకూడనివి, ఎలా అప్రమత్తంగా ఉండాలి, దోపిడీ ఘటనలను అరికట్టేందుకు పోలీసులకు స్థానికులు ఎలా సహకరించాలనే అంశాలపై అవగాహన కల్పించేందుకు అంగీకరించారని అన్నారు. అవగాహన కార్యక్రమంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చిన జెఏసి నాగారంను పోలీస్ అధికారి అభినందించారు.

## వరంగల్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ

**వరంగల్, మార్చి 5 (నిఘా న్యూస్):** ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే అన్నారు క్షేత్ర స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై బుధవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తి చేసిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిని సమీక్షించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన లో వేగం పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బల్దియా ప్రధాన కార్యాలయంతో పాటు కాశీబుగ్గ ఖాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సి పి ని ఆదేశించారు వార్డు ఆఫీసర్ లు ప్రతి రోజు 50 దరఖాస్తులను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ పై అవగాహన కోసం సర్వేయర్ ల సేవలు వినియోగించు కోవాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు రజిత నస్రీన్ ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి యేర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ

**మోత్కూరు, మార్చి 5 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం 25శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మున్సిపల్ కమిషనర్ కే.సతీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ గతంలో 2020 సం.రంలో రూ.1000లు చెల్లించి ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారు వెంటనే 25శాతం రాయితీతో ఫీజు చెల్లించి తమ ఫ్లాట్లను క్రమబద్ధీకరించుటకు అవకాశం ఉన్నదని అన్నారు.ఈ క్రమబద్ధీకరణకు చివరి తేది 31మార్చి 2025 అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ సి.శ్రీకాంత్,శ్రావణ్,కార్యదర్శిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కెవిఎస్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**గోకవరం, మార్చి5 (నిఘా న్యూస్):** గోకవరం కెవిఎస్ డిగ్రీ కళాశాల నందు నేడు ఉదయం 9గంటల నుండి ప్రముఖ కంపెనీలైన పాక్స్ ఖాన్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ, వైఎస్.కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, జీజే పొల్యూషన్ కంపెనీల యందు ఉద్యోగముల నియామకం కోసం మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పివివి ప్రసాద్ తెలియజేశారు. ఏదైనా ఇంటర్, డిగ్రీ పాసై ఉండి ఆసక్తిగల అభ్యర్థులు స్త్రీ, మరియు పురుష అభ్యర్థులు గోకవరం పద్మప్రియ థియేటర్ వద్ద గల కళాశాల నందు ఇంటర్వ్యూకు రావాలని ఆయన అన్నారు. ఉద్యోగంలో సెలెక్ట్ అయిన వారికి ఆకర్షణీయమైన జీతం, వసతి భోజన సదుపాయాలు ఆయా కంపెనీలలో కల్పించబడినని ఆయన తెలిపారు.

# కలెక్టరేట్ లో... దివ్యాంగులకు మధ్యాహ్న భోజనం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మార్చి 5(నిఘా న్యూస్):** కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్‌లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 40రోజుల క్రితం ప్రజావాణిలో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయా నికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్‌కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 3నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పని సరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

జిల్లా కలెక్టరేట్‌లోని క్యాంటీన్‌లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్‌కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్‌లో బిజెపి శ్రేణుల సంబరాలు

**రామంతపూర్, మార్చి 5 (నిఘా న్యూస్):** కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం నుంచి ఉద్యోగ సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపొందిన సందర్భంగా బుధవారం రామంతపూర్ మెయిన్ రోడ్డు పబ్లిక్ స్కూల్ వద్ద రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బానసంచా కాల్చి స్వీట్లు పంచడం జరిగింది. కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, సెన్సార్ బోర్డు నెంబర్ ముత్తినేని జగదీష్, బుర్ర రాజేశ్వర్, మేడ్చల్ జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ, మేడ్చల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ తాళ్ల బాలకృష్ణ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణ దాస్, వేముల తిరుపతయ్య, కందగట్ల దయానంద రెడ్డి, ఊరే నాగేష్ గుప్తా, కొండ సతీష్, పలుగుల అంజయ్య పటేల్, తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్, పబ్బాల రామకృష్ణ, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రభు లింగం, పూనమ్ దుర్వే, జక్కా పర్వతాలు, వెంపటి శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, బాలు, అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగ గౌడ్, శీలం సుధా, డివిజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన సమస్యల పరిష్కారానికి పోరాటాలు

### చేవెళ్ల డిక్లరేషను అమలు చేయాలి

### గిరిజన సమాఖ్య సమావేశం డిమాండ్

**ఖమ్మం, మార్చి 5(నిఘా న్యూస్):** గిరిజన సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. గిరిజనులను సమీకరించి భవిష్యత్తు పోరాటాలకు సంసిద్ధులను చేయాలని ఆయన కోరారు. గిరిజన సమాఖ్య సమావేశం బుధవారం గిరిప్రసాద్ భావనంలో బానోత్ బచ్చారావు అధ్యక్షతన జరిగింది.సమావేశంలో సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం గిరిజనులకు సంబంధించి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గిరిజన ప్రాంతాల్లోనే ఖర్చు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి మాట్లాడుతూ, చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 16 అంశాలతో కూడిన హామీలను గిరిజనులకు ఇచ్చి దానిని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి గిరిజనుడికి ఇంటిని మంజూరు చేయడంతో పాటు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని రామ్మూర్తి కోరారు. అటవీ హక్కుల చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేసి అర్హత కలిగిన పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పథకం పనితో సంబంధం లేకుండా ప్రతి గిరిజన కుటుంబానికి రూ. 12వేలు ఇవ్వాలని రామ్మూర్తి కోరారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం గ్రామ పంచాయతీకి అరుదైన గౌరవం

**గోకవరం, మార్చి 5 (నిఘా న్యూస్):** గోకవరం పంచాయతీ జాతీయ స్థాయిలో ఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారతపై నిర్వహించిన వర్క్ షాప్‌లో సర్పంచ్ కొమరం శ్రావణి, పులపర్తి బుజ్జి పంచాయతీ కార్యదర్శి బొర్రు శిరీష పాల్గొన్నారు. జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ వర్క్ షాప్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి గోకవరం గ్రామపంచాయతీ ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీ గా ప్రాతినిధ్యం వహించింది. మహిళల భాగస్వామ్యంతో గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వర్క్ షాప్‌లో వివ రించినట్లు తెలియజేశారు. ఈ వర్క్ షాప్‌లో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఫిసరీస్ పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహాయ మంత్రి ఎస్పీ సింగ్ కేంద్ర మహిళా సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి పాల్గొన్నారు. ఈ గౌరవం దక్కడానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంచాయతీ రాజ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్, కూటమి నాయకులకు, పంచాయతీ వార్డు సభ్యులకు, గోకవరం గ్రామ ప్రజలకు సర్పంచ్ కొమరం శ్రావణి పులపర్తి బుజ్జి తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి నోటి ఆరోగ్యం ముఖ్యం

### ప్రముఖ దంతవైద్య నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా

**హైదరాబాద్, మార్చి 5 (నిఘా న్యూస్):** ఆరోగ్యవంతమైన జీవితానికి నోటి ఆరోగ్యం ఎంతో ముఖ్యం అని ప్రముఖ దంతవైద్య నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా సూచించారు. సరైన బ్రషింగ్ పద్ధతులను అనుసరించి డాబర్ రెడ్ టూత్ పేస్ట్ లాంటి ఆయుర్వేద పరిష్కారాలను చేర్చడం వల్ల దీర్ఘకాలిక దంత ఆరోగ్యాన్ని ఉండవచ్చని అన్నారు. ఆయుర్వేద పదార్థాలతో డాబర్ రెడ్ పేస్ట్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ) సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ను పొందిందని తెలిపారు. దంతవైద్య దినోత్సవం సందర్భంగా డాబర్ ఆధ్వర్యంలో డెంటల్ హెల్త్ క్యాంప్ నిర్వహించినట్టు తెలిపారు. నిపుణులు సిఫార్సు చేసిన నోటి సంరక్షణ చిట్కాలను పాటించాలని సూచించారు. నోటి సంరక్షణతో దీర్ఘకాలిక సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అన్నారు. పేలవమైన దంత పరిశుభ్రత గుండె జబ్బులు, డయాబెటిస్ కు దారి తీస్తుందన్నారు.

# 10న... హైదరాబాద్ లో మరో మిలియన్ మార్చ్

**వలిగొండ, మార్చి 5(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ కోట్లాదిమంది తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సకల జనులు పాల్గొని మిలియన్ మార్చ్ తలపెట్టి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమ కారులకు గత దశాబ్ద కాలం నుండి జరుగుతున్న అన్యాయాలపై నిరసనగా ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ లో మరో మిలియన్ మార్చ్ ర్యాలీని అమరవీరుల గుర్తు చేసుకుంటూ గన్ పార్కు వరకు ర్యాలీని విజయవంతం చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ అని ఆయన అన్నారు. తెలంగాణ గడ్డలో అన్యాయాలను అక్రమాలను సహించారని అన్నారు. 1969లో తొలి తెలంగాణ ఉద్యమం అమరణ నిరాహార దీక్షతో ప్రారంభమైందని ఆనాడు జరిగిన ఉద్యమంలో 369 మంది ఉద్యమకారులు బలయార ని మలిదశ ఉద్యమంలో 1200 మంది చేసిన త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ కారులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కేసీఆర్ చేసిన తప్పులు తాము చేయమని తన మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను సంవత్సరం గడిచి పోయినా అమలు చేయక పోవడం దారుణం అన్నారు. జై తెలంగాణ అంటూ అమరవీరుల స్ఫూర్తితో మరోసారి 10న మిలియన్ మార్చ్ ప్రశాంతంగా ర్యాలీని నిర్వహిస్తామన్నారు.

# విధుల నుండి తొలగించి అన్యాయం చేయొద్దు

- ఎమ్మెల్యేను కలసి విన్నవించిన
- అగ్రీ వర్సిటీ సెక్యూరిటీ గార్డులు

**రాజేంద్రనగర్, మార్చి 5(నిఘా న్యూస్):** గత 25 ఎండ్లనుండి అగ్రీ వర్సిటీలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తు వర్సిటిని కన్నీటి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నా మని, అలాంటిది, మా అందరిని విధుల నుండి తొలగించి, మా పోట్ట కోట్టి,ఎక్స్ సర్వీస్ సెక్యూరిటీ గార్డులను విధులకు తీసుకుంటారని ప్రచారం జరుగుతుందని, అగ్రీ వర్సిటీ సెక్యూరిటీ గార్డులు అన్నారు. ఈ మేరకు తమకు న్యాయం చేయాలంటూ స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఆయన నివాసంలో కలసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. తమను విధుల నుండి తొలగిస్తే,మా కుటుంబాలు రోడ్డున పడుతాయని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. విధుల నుండి తొలగించకుండ ప్రత్యేక చోరవ చూపాలని కోరారు. దింతో వెంటనే అగ్రీ వర్సిటీ ఉపకులపతి ఆల్దాస్ జానయ్యతో చరవాణిలో మాట్లాడి,స్థానిక సెక్యూరిటీ గార్డులకు అన్యాయం చేయవద్దని ఎమ్మెల్యే అన్నారు. అగ్రీ వర్సిటీ సెక్యూరిటీ గార్డులకు పలువురు స్థానిక రాజకీయ నేతల మద్దతు తెలిపారు. సెక్యూరిటీ గార్డులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని, సంపూర్ణ మద్దతుగా ఉంటుందన్నారు. అవసరమైనతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ఎమ్మెల్యే నేతృత్వంలో కలసి సమస్యను వివరిస్తామని మైలార్దేవపల్లి డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ధనుంజయ్, సీనియర్ నాయకులు డేవిడ్, శ్రీనివాస్ యాదవ్, అన్నారు. ఎమ్మెల్యే ను కలసిన వారిలో సెక్యూరిటీ గార్డులు సన్నీ, బాలయ్య, రాము, ముక్క నర్సింహా, రవి, యాదయ్య, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

## రాయల సుభాష్ చంద్ర బోస్ వర్ధంతి వేడుకలు

**నారాయణపేట, మార్చ్ 5 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్ లో రాయల సుభాష్ చంద్రబోస్( రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ పోస్టర్‌ను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు బి యాదగిరి మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) దోపిడి పీడనలేని సమ సమాజం నిర్మించాలని, పీడిత తాడిత ప్రజల ముఖ్యంగా ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని మనిషిని వేరొక మనిషి వేరొక మనిషిని దోపిడీ చేసే షావుకారి, దొరల, భూస్వాముల, పెట్టుబడి దారి విధానం నశించాలని, సగటు మనిషికి కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం సమానంగా అందాలని అసమానతల సమాజం మారి సమా సమాజాన్ని నిర్మించాలని తన శక్తి యుక్తుల్ని ముఖ్యంగా తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసి 42 సంవత్సరాలు అజ్ఞాత జీవితాన్ని గడిపిన ప్రజా పోరాట యోధుడు రవన్న అన్నారు. ఉద్యమ సందర్భంగా వచ్చిన మీత వాద అతివాదులకు వ్యతిరేకంగా ప్రజాపంథాకై పోరు నడిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 9వ వర్ధంతి సభ ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా, ఆతర్వాత న్యూ డెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడు ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశబ్దల కాలం పునాదులు వేస్తూ తీవ్రంగా కృషి కొనసాగించారు. అన్న ఆశయ సాధన కోసం పనిచేయాలని ఖమ్మంలో ఈ నెల 9న జరిగే తొమ్మిదవ వర్ధంతిని పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు, చెన్నారెడ్డి, ప్రశాంత్, బి నరసింహ,కెంచే నారాయణ, అంజి, సాయి, జి వెంకటప్ప, వెంకటేష్ గౌస్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం

### నాయకుల సమావేశంలో వక్తలు దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరినాథబాబు

**ఖమ్మం, మార్చి 5(నిఘా న్యూస్):** పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని,మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులా పురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రా యాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉ ందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్ని కలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులా పురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందు బాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచు కుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపా దనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.

## మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి, మార్చ్ 5 (నిఘా న్యూస్):** క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్రాంతి అన్నారు. మహిళా దినోత్సవం మార్చి 8 ని పురస్కరించుకొని ముందస్తుగా జిల్లాలోని మహిళా ఉద్యోగులకు కలెక్టర్ ఆదేశాల మేరకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో వివిధ అంశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. మహిళలతో కలిసి పోటీలో పాల్గొని చెస్ , క్యారమ్స్ ఆడారు . ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మహిళల్లో ఆత్మ విశ్వాసం పొందడంతో పాటు మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుమతులు అందజేయున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా ఉద్యో గులకు రన్నింగ్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, క్యారమ్స్, టెన్నికాయిట్, స్లో అండ్ ఫాస్ట్ వాక్, బ్లోయింగ్ బెలూన్స్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ, సెంట్రల్ యూనియన్ కార్యదర్శిలు నిర్మల రాజకు మారి, టిఎన్జీవో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వేల్పూర్ రవి ,అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌస్ ,సెంట్రల్ యూనియన్ ఆఫీస్, జిల్లా టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు ,మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## టిటిడి క్రీడా పోటీల్లో క్రికెట్ విజేతలు

**తిరుపతి, మార్చి 5 (నిఘా న్యూస్):** టిటిడి ఉద్యోగులకు నిర్వహిస్తున్న క్రీడల్లో సీనియర్ ఆఫీసర్స్ క్రికెట్ పోటీలు ఎస్ వి, హై స్కూల్ గ్రౌండ్ నందు జరిగింది. ఈ క్రికెట్ పోటీలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జున ప్రసాద్, జట్టు విజయం సాధించింది. రన్నర్స్ గా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ బాబు జట్టు నిలిచింది.స్కోర్ వివరాలు మొదట బ్యాట్టింగ్ చేసిన లక్ష్మణ్ బాబు జట్టు నిర్ణీత 15 ఓవర్ లలో 125 పరుగులకు 4 వికెట్లు కోల్పోయింది.ఆ జట్టు లో వెంకటేశ్వర్లు నాయుడు 50 పరుగులు సాధించారు. అనంతరం బ్యాట్టింగ్ చెప్పట్టిన మల్లికార్జున ప్రసాద్ జట్టు 14 ఓవర్ లకే 122 పరుగుల లక్ష్యం చేధించింది.ఆ జట్టులో అడిషనల్, సి వి ఆండ్ ఎస్ ఓ, శివకుమార్ రెడ్డి,35 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును గెలిపించారు.

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

**ధర్మపురి, మార్చి 5(నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కటికనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కటికేనపల్లిలో 2024-25 విద్యాసం వత్సరంలో పదవ తరగతి పూర్తిచేసుకునే విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ విద్యార్థులు డ్యాన్సులు చేస్తూ అలరించారు.ఈ కార్యక్ర మంలో విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యా ర్థులు పరీక్షలకు ప్రిపేర్ అయి బాగా రాసి భవిష్యత్‌లో ఉన్నత స్థితిలో నిలవాలని ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉపాధ్యాయులు వెంక టేశ్వర్లు, నర్సయ్య,సునీత,విజయ్ కుమార్, జహంగీర్, సరిత, రోజా, పి.ఈ.టి. కుమార్,సి.ఆర్.పి.బట్టు కుమారస్వామి తదితరులు ఆకాంక్షించారు.

## ఎండిపోతున్న పంట పొలాలు

### ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి

**వలిగొండ, మార్చి 5(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండ లం అరూరు గ్రామం లో మత్స్యగిరి గుట్ట సమీపంలో బాసాని సాయిలు రెండు ఎకరాలు వరి పంట పూర్తిగా ఎండిపోయింది. ఈ నిరుపేద రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# అన్నదాతలను మోసం చేస్తున్న ముఠా గుట్టురట్టు

## ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**వరంగల్, మార్చి 5 (నిఘా న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్క్ఫోర్స్ మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు రెండు కార్లు ఐదు సెల్ఫోన్లు నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారి వివరాలు పిల్ల నాగ వెంకట రంగారావు ముద్దంగుల ఆదిత్య కాట్రా గౌడ్ భాస్కర్ రెడ్డి పిట్ల నవీన్ నలుగురు నిందితులను పోలీసులు గుర్తించారు. అనుమానస్పదంగా ఒక కారు తనిఖీ చేయగా,కారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైనకాట్రగౌడ భాస్కర్ రెడ్డి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించ డంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా మంగళవారం నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్క్ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్పై దాడి చేసి మిగతా నలుగురు నిందితులతో పాటు బెయర్ టాటా కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగుల మందులు నాలుగు ప్రముఖుల కంపెనీల లేబుల్స్ తో నకిలీ మందులతో రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు గడ్డి మందులు లెబుల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, టాస్క్ఫోర్స్ వరంగల్ ఏసిపిలు మధుసూధన్ నందిరాం నాయక్ టాస్క్ఫోర్స్ మట్టెవాడ ఇన్స్పెక్టర్లు సార్ల రాజు, గోపి ఎస్ ఐలు భానుప్రకాశ్ లచ్చయ్య సాంబయ్య ఏఏఓ సల్మాన్ పాషా కానిస్టేబుళ్ళు సురేష్ సాంబరాజు సురేందర్ రమేష్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ముచ్చుమర్రి నుంచి కె. సి. కెనాల్‌కు సాగు నీరు విడుదల

### ఫలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రయత్నం

**నంద్యాల, మార్చ్ 5 (నిఘా న్యూస్):** ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కె.సి.కెనాల్‌కు సాగునీరు విడుదల చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్న కేసి కెనాల్ ఆయకట్టు రైతులు. బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేసి కెనాల్ ఆయకట్టు రైతులను ఆదుకోవాలని, అరుతడి పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని, రైతులు తీవ్రంగా నష్టపోతారని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి, రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లడంతో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించి ఆదేశాలు ఇవ్వడంతో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్ద ఈ రోజు నిలిపిన నీటి విడుదలను కేసి కెనాల్ అధికారులు పునరుద్ధరణ చేసి కేసి కెనాల్‌కు నీటిని విడుదల చేశారు.

## ఎస్బిఐలో తాకట్టు పెట్టిన బంగారం చోరీ

### ఖాతాదారుల ఆందోళన

**వరంగల్, మార్చి 5 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో చోరీకి గురైన ఎస్బిఐ బ్యాంకులో బంగారం ఖాతాదారుల ఆందోళన. బాధితులకు బంగారం విలువ కట్టిస్తానని చెప్పి బ్యాంకు చుట్టూ తిప్పిస్తున్నారని బాధితుల ఆందోళన చేపట్టారు. పోయిన బంగారానికి తరుగు తీసి డబ్బులు చెల్లిస్తామని బాధితులకు చెప్తున్న బ్యాంక్ అధికారులు వాయిదాలు పెడుతూ బ్యాంక్ చుట్టూ తిప్పుతున్నారని బాధితులు ఆందోళన వ్యక్తపరిచారు. మా బంగారానికి మార్కెట్ ధరను చెల్లించాలని బ్యాంక్ అధికారులను నిలదీసిన బాధితులు.

## మానసిక సమస్యతో ఆత్మహత్య

**మోత్కూరు, మార్చి 5 (నిఘా న్యూస్):** మోత్కూరు మున్సిపాలిటీ అంగడి బజార్ లో నివాసం ఉండే బీసు లింగస్వామి (50) గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో జరిగిన సంఘటనతో మానసికంగా ఆరోగ్యం సరిగా ఉండకపోవడంతో ఇంటిలోనే ఉండేవాడు. రోజు లాగానే బుధవారం ఇంటి నుండి బయలుదేరిన లింగస్వామి సుందరయ్య కాలనీ సమీపంలో ఒక చెట్టుకు తాడుతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతునికి భార్య,ఇద్దరు కొడుకులు,ఒక కూతురు ఉన్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని,స్థానికుల సహాయంతో మృతదేహాన్ని కిందికి దించారు.ప్రాథమిక విచారణలో అతడు గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు.పంచనామ నిర్వహించి మృత దేహాన్ని పోస్టుమార్టం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మరింత విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా ట్రాన్స్ జెండర్స్ జల్సా ఫంక్షన్ వేడుకలు

**ఏటూరునాగారం, మార్చి 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని అరుణ ఫంక్షన్ ప్యాలెస్ లో బుధవారం ట్రాన్స్ జెండర్స్ ఈసం హిందు ఆధ్వర్యంలో జల్సా ఫంక్షన్ కార్యక్రమము నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరైనారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ సమాజంలో ట్రాన్స్ జెండర్లకు గౌరవం ఇస్తూ హేళన చేయకుండా గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్నె సత్యం, ఎస్టి. సెల్ అధ్యక్షుడు చేల వినయ్, కురుశం మహేష్, కుక్కల రాములు, మండల సహాయ కార్యదర్శి ఈసం జనార్దన్, మండల ఎస్టీ సెల్ సహాయ కార్యదర్శి సోనప కిరణ్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా జాలిముడి ప్రాజెక్టు

### కోట్ల ఖర్చు అయినా తీరని రైతుల పాటలు

**మధిర, మార్చి 5(నిఘా న్యూస్):** కోట్లు వెచ్చించి జాలిముడి ప్రాజెక్టు నిర్మించారు. కానీ ఆ ప్రాజెక్టు రైతులకు నిరుపయోగంగా మారిందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు.బుధవారం మండల పరిధిలోని జాలిముడి ప్రాజెక్టును బిఆర్ఎస్ నాయకుల బృందం రైతులతో కలిసి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రాజెక్టును సందర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టేటప్పుడు అవి ప్రజలకు ఉపయోగ కరంగా ఉండాలి తప్ప రాజకీయ నాయకులకు లాభాలు ఆర్జించే విధంగా నిర్మాణాలు చేపడితే ఆ ప్రాజెక్టులు జాలిముడి ప్రాజెక్టు లాగే ఉంటాయన్నారు. ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టడం వల్ల ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయని ప్రాజెక్టులో డొల్లతనం స్పష్టంగా కనపడుతుందన్నారు.ప్రాజెక్టు కాలువలు కొట్టుకుపోతే రైతులు ప్లాస్టిక్ పైపులు వేసుకొని నీళ్లు నడుపుకోవాల్సిన దుస్థితి రైతులకు వచ్చిందని కోట్ల రూపాయల ఖర్చుపెట్టిన రైతుల పాట్లు తీరలేదని అన్నారు.తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,బి ఆర్ఎస్ టౌన్ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి,అరిగే శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్లు మార్త నరసింహారావు,కనకుపూడి పెద్ద బుచ్చయ్య,మాజీ రైతు సమన్వయ సమితి చావా వేణు బాబు,మాజీ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి,కర్నాటి శ్రీనివాస రావు,బొగ్గుల వీరారెడ్డి, కోన నరేందర్ రెడ్డి, ఐలూరి ఉమామహేశ్వర రెడ్డి, ఆళ్ల నాగబాబు, జీడిమెట్ల కృష్ణ, ఐలూరి వీరారెడ్డి, ఐలూరి నర్సిరెడ్డి, పంతంగి రాంబాబు, కొంగర రంగయ్య, కొంగర విశ్వేశ్వరరావు, బాదినేని అంజయ్య, బాదినేని వెంకట్రామయ్య, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిధిరాల రాంబాబు, నాగులవంచ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం కుంగి పోయిందన్నోళ్ళు కళ్ళు తెరవండి

### రంగనాయక సాగర్‌ను సందర్శించిన హరీష్ రావు

**సిద్దిపేట, మార్చి 5 (నిఘా న్యూస్):** ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో 50వేల ఎకరాల్లో పంట సాగు అవుతుంది. పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా, అనంతసాగర్ నుండి ఒక టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు పంపినందుకు ఉత్తమ్ రెడ్డి ధన్యవాదాలు. నా కోరిక మేరకు ఒక్క టిఎంసి నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేసారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తుంది ప్రజలకు నష్టం చేయకూడదు. ఎస్సారెస్పీ స్టేజ్2లో తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. గతంలో ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ, కాలేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరును అందించాం. కాలేశ్వరంలో 15 రిజర్వాయర్లు బాగున్నాయి, 203 కిలోమీటర్ల టన్నెల్లు బాగున్నాయి, 19 సబ్ స్టేషన్లు బాగున్నాయి, 21హౌసులు బాగున్నాయి, ప్రెజర్ మైన్లు బాగున్నాయి. 1530 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్. 98 కిలోమీటర్ల ప్రెజర్ మెన్ పైప్ లైన్.530 మీటర్ల ఎత్తు లిఫ్ట్, 141 టిఎంసిల రిజర్వాయర ల సామర్థ్యం ఫైవన్ని బాగున్నాయ్ మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీ గోరంతను కొండంత చేసి బిఆర్ఎస్ పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ 15 నెలల్లో మేడిగడ్డలో కుంగిన పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదు. నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి. ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటను కాపాడే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలో 500-1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. రంగనాయక సాగర్ కింద, అనంతగిరి కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాలేశ్వరం పంట కాదా. కళ్లు ఉండి కల్లు లేని కబోధుల్లా చెవులు ఉండి చెవిటి వాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి. కాలేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి. రైతులతో పాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారులకు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదు. కాలేశ్వరం తెలంగాణకి వరప్రదాయిని. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదు.

## టీజీవో భవన్‌లో ఉమెన్స్ డే పోస్టర్ విడుదల

### హైదరాబాద్ జిల్లా టీజీవో మహిళా కమిటీ నియామకం

**హైదరాబాద్, మార్చి 5 (నిఘా న్యూస్):** టీజీవో భవన్ లో టీజీవో హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం ఉమెన్స్ డే వాల్ పోస్టర్- 2025 విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ సత్య నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.శ్యామ్‌లు హాజరయ్యారు. కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా టీజీవో అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ అధ్యక్షత వహించగా కార్యదర్శి ఖాదర్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ మహిళలు అన్నిరంగంలో ముందుం డాలని జిల్లా మహిళా విభాగాన్ని ఏలూరు శ్రీనివాసరావు బుధవారం ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా మహిళా భాగం చైర్పర్సన్‌గా ఇంజులారెడ్డి, కన్వీనర్‌గా డాక్టర్ సునీత జోషి, వైస్ చైర్ పర్సన్‌గా చంద్రజ్యోతి, కేపీ జయ, నీరజారెడ్డి కోకన్వీనర్ గా డాక్టర్ అమరావతి యాదవ్, జి.పావని, ట్రెజరర్‌గా వందన, కార్యవర్గ సభ్యులుగా స్రవంతి, ఇందిరను నియమించారు. కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు, శోకత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదుపై ఆర్డీవో తనిఖీలు

**చంద్రగిరి, మార్చి 5 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కె.వడ్డేపల్లి పంచాయతీ రెవెన్యూలో బుధవారం ఆర్డిఓ రామ్మోహన్ ఈ-పంట నమోదుపై ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. కె.వడ్డేపల్లి పంచాయతీ 659 సర్వేలో నాటిన వరి పంటను పరిశీలించారు.ఈ-పంట నమోదు ప్రక్రియ రైతులకు వేగవంతంగా చేయాలని పేర్కొన్నారు. రైతులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ కౌశిక్, వీ.ఆర్.ఓ కృష్ణ పిళ్ళై,లక్ష్మి,వానాద్రి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ ఆలయంలో నేడు విగ్రహాల ప్రతిష్ట

### ఆలయ చైర్మన్ బండారు వెంకట్ రావు

**రామంతపూర్, మార్చి 5(నిఘా న్యూస్):** రామంతాపూర్ ప్రధాన రహదారిలోని శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో శ్రీ విజయ గణపతి, కాశీ విశ్వేశ్వరస్వామి, సుబ్రహ్మణేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బండారు వెంకట్రావ్ తెలిపారు. ఆరవ తేది గురువారం ప్రతిష్టాపన ఉత్స వాలు జరుగుతున్నాయని, ఈ సందర్భంగా యంత ప్రతిష్ఠ నిర్వహిస్తున్నామని తెలిపారు. విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలకు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. ప్రతిష్టాపన కార్యక్రమాలు అనంతరం అన్నదాన వితరణ ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# పసివాడి వేదనకు స్పందించిన జిల్లా ఎస్పీ

- సవతి తల్లి చిత్రహింసలపై దర్యాప్తు
- ఇంటికి తీసుకెళ్లి భోజనం చేయించి ఓదార్చిన ఎస్పీ రావుల గిరిధర్

**పెబ్బేరు, మార్చి 5 (నిఘా న్యూస్):** పసి బాలుడి వేదనను పోలీసు హృదయం ప్రేమతో ఆదరించి అక్కున చేర్చుకున్న ఘటన వనపర్తి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. సవతి తల్లి పెట్టే బాధలను మనసు నుండి బయటికి రానీయకుండా భరిస్తున్న ఒక బాలుడిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేరదీసి అతని భద్రతకు భరోసా కల్పించారు. వివరాలలోకి వెళితే పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన గొల్ల నరసింహ, వనితల కుమారుడు(9) వనిత అనారోగ్యంతో రెండేళ్ల కిందట మరణించగా పెద్దల బలవంతంపై నరసింహకు సమీప బంధువైన లక్ష్మిని రెండవ పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళైన కొత్తలో లక్ష్మి బాలున్ని బాగానే చూసుకునేది. కాలం గడిచేకొద్దీ కక్ష సాదింపుకు పాల్పడడం ప్రారంభించింది. చీటికీ మాటికి ఎవరూ లేని సమయంలో శారీరకంగా చిత్ర హింసలకు గుర్తుచేస్తూ నరకం చూపడం మొదలు పెట్టింది. ఏదో ఒక సాకుతో చిన్న విషయానికి చాటు మాటుగా తిట్టడం కొట్టడం అతని సవతి తల్లి శారీరకంగా హింస పెడుతూ అతనికి నిప్పులో కాల్చిన సలాకితో అతని తొడలు కాల్చినది. ఆ విషయం బాలుడు తండ్రికి చెప్పినా ఆమె అరాచకానికి అడ్డుకట్ట వేయలేక పోయాడు.మంగళవారం బాలుడిని అకారణంగా ఆమె చితక బాధగా ఆ విషయాన్ని ఆ అబ్బాయి తన మేనమామ రామచంద్రయ్యకు ఫోన్ ద్వారా తెలిపాడు. రామచంద్రయ్య బాలుని తీసుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫిస్‌కు చేరుకున్నాడు. ఆ అబ్బాయికి సంబం ధించిన వృత్తాంతమంతా రామచంద్రయ్య ఎస్పీకి వివరించాడు. దెబ్బలను గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తున్న బాలున్ని ఎస్పీ రావుల గిరిధర్ చేరదీసి అల్పాహారాన్ని అందజేసి ఊర డించారు. అనంతరం ఎస్పీ తనతో పాటు నివాస గృహానికి తీసుకెళ్లి భోజనం చేయించి కొద్దిసేపైన తర్వాత అతని ద్వారా జరిగిన సమాచార మంతా రాబట్టారు. సవతి తల్లి పెడుతున్న బాధలను, ఆ పసి హృదయం భరించిన తీరును విన్న ఎస్పీ చలించి పోయారు. వెంటనే ఆ అబ్బాయిని జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధికారి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి, భరోసా కేంద్రం కో ఆర్డినేటర్ల ద్వారా బాలుడు ఎదుర్కొన్న మనోవేదనను,

చిత్రహింసల వివరాలను సేకరించాలని వారిని కోరారు.వారి నివేదిక ఆధారంగా నిందితురాలిపై పెబ్బేరు పోలీస్టేషన్లో కేసు నమోదు చట్టపరంగా చర్యలు చర్యలు తీసుకున్నారు. బాలుడు భయం వీడే విధంగా చైతన్యం తీసుకువచ్చి జిల్లాలోని ఏదేని పాఠశాలలో చేర్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com